Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 238 విశాఖపట్నం, 06 జూలై 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ



**ఢిల్లీ:** వైకాపా ప్రభుత్వ దుష్పరిపాలన కారణంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్ర ఆర్థిక అవసరాలపై మెమోరాండాన్ని ఆమెకు అందజేశారు. ఏపీకి నిధుల కేటాయింపులు ఎందుకు పెంచాలో అందులో వివరించారు. సుమారు గంట పాటు వివిధ అంశాలపై కేంద్రమంత్రితో సీఎం చర్చించారు.

అప్పుల భారంతో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని.. పలు ప్రాజెక్టులకు ఆర్థికసాయం అందించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. పోలవరం, అమరావతితో పాటు వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కోరారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడి తప్పిందని వివరించారు. 2023-24లో రాష్ట్ర అప్పులు జీఎస్‌డీపీలో 33.32 శాతానికి చేరుకున్నాయని తెలిపారు. 2019-20లో అది 31.02 శాతమే ఉందని సీఎం గుర్తుచేశారు. పెండింగ్‌లో ఉన్న విభజన అంశాలను పరిష్కరించాలని నిర్మలను చంద్రబాబు కోరారు. సీఎం విజ్ఞప్తిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. వీలైనంతవరకు

(మిగతా 2లో)

## ఆర్మడ్ రిజర్వ్ పోలీసు కవాతును పరిశీలించిన విశాఖ నగర కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం నగర ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది కవాతును పరిశీలించుటకు వచ్చిన నగర పోలీసు కమీషనర్ మొదటగా సిబ్బంది యొక్క గౌరవ వందనం స్వీకరించారు .సిబ్బంది నిర్వహించిన పెరేడ్ ను వీక్షించిన సీపీ , పరిశీలన వాహనంలో మైదానం లోపలకు వెళ్లి,సిబ్బంది యొక్క టర్న్ ఔట్ ను నిశితముగా పరిశీలించడం జరిగింది.అనంతరం సిపి మాట్లాడుతూ ఈ రోజు మొట్టమొదటి సారి గా మనం కలుసుకోవడం సంతోషకర విషయం అని, ప్రతీ జిల్లాకు ఏ.ఆర్ ఫోర్స్ చాలా ముఖ్యమైన ఆస్తి అనీ,ఆర్మడ్ రిజర్వ్ ఏ సమయంలో నైనా లా & ఆర్డర్ సమస్య ఉన్నప్పుడు, బందోబస్తు అవసరం ఉన్నప్పుడు ఒక ఆయుధం లా పనిచేస్తుస్తుందని తెలుసు, అందుకే మీరందరు ఆరోగ్యముగా ఉంటూ , కుటుంబ సభ్యులతో సరైన సమయం గడుపుతూ, ఉల్లాసముగా ఉండాలి, అవసరమైన సమయానికి శెలవు దొరకాలి , అవసరమైన వసతులు అందుబాటులో



ఉండాలి , వీటన్నిటికోసం ప్రజలకు ఎల్లవేళలా నేను అందుబాటులో ఉండే ఒక 7995095799 ఫోన్ నెంబరును ఇవ్వడం జరిగినది, ఈ నెంబరు మన పోలీసు శాఖ సిబ్బందికి కూడా ఇవ్వడం జరిగినది, హోంగార్డు నుండి పీసీ లు, హెచ్.సి లు, ఏ.ఆర్.ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు, ఆర్.ఐ లు మరియు మీ కుటుంబ సభ్యులు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవచ్చు అని తెలిపారు.మీకు ఏ ఇబ్బంది ఉన్నా, సమస్య ఉన్నా రాత్రి, పగలూ అయినా నిరభ్యంతరంగా నాకు కాల్ చేయ వచ్చు లేదా ఎస్ఎంఎస్ ద్వారా వాట్సాప్ ద్వారా కూడా తెలియజేయవచ్చు అని తెలిపారు.

నేను విశాఖ నగర పోలీసు కమీషనర్ గా బాధ్యతలు తీసుకున్న జూలై 1 వ తేదీ నుండి చాలా మంది విజిటర్స్ ను కలవడం జరుగుతుంది, అందులో చాలామంది పారిశ్రామిక వేత్తలు కూడా ఉండడం జరిగినది, వారితో మాట్లాడగా వారు సి.ఎస్.ఆర్ క్రింద పోలీసు సిబ్బందికి ఉపయోగపడే విధముగా ఏదైనా సంక్షేమం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు, అందువలన ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది అందరికీ ఉపయోగపడే విధముగా ఏం చేస్తే బావుంటుంది, ఏ వసతుల కోసం ఇండస్ట్రీస్ యొక్క సహాయం తీసుకోవచ్చు, ప్రభుత్వం నుండి వనరులు అడగవచ్చో మీరు అందరూ నాకు కాల్ ద్వారా

(మిగతా 2లో)

## కవితకు మళ్లీ జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు



న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మళ్లీ ట్రయల్ కోర్టు జ్యుడీషియల్ కస్టడీని పొడిగించింది. జ్యుడీషియల్ రిమాండ్‌ను జూలై 18 వరకు న్యాయస్థానం పొడిగించింది. చాలాసార్లు కవిత బెయిల్ పిటిషన్లు వేసినప్పటికీ న్యాయస్థానం వాటిని తిరస్కరించింది. ఇటీవల ఢిల్లీ హైకోర్టులో వేసిన రెండు పిటిషన్లను కూడా కొట్టివేయడంతో కవితకు నిరాశ ఎదురైంది. లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించి మార్చి 15న కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. అనంతరం ఈడీ కస్టడీకి అనుమతినిచ్చింది. అనంతరం జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో తీహార్ జైలుకు తరలించారు. గత నాలుగు నెలలుగా జైల్లోనే కవిత ఉంటున్నారు. లిక్కర్ స్కామ్‌లో ఆప్‌కు కవిత రూ.100 కోట్లు ముడుపులు అందించినట్లుగా ఈడీ ఆరోపించింది.

## భారీగా పెరగనున్న జనరల్ కోచ్‌లు : అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ:** భవిష్యత్తులో రైళ్లలో జనరల్ కోచ్‌లు భారీగా పెరగ నున్నాయి. ఆ దిశగా ప్రత్యేక డ్రైవ్ కింద చర్యలు చేపట్టామని కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఇప్పటికే ప్రత్యేక డ్రైవ్ కింద 2,500 జనరల్ కోచ్‌ల తయారీ చేపట్టామని, మరో 10 వేల కోచ్‌ల తయారీకి కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో



జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'దేశవ్యాప్తంగా రైల్వే మౌలిక సదుపాయాలను పెంపొందించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. దేశవ్యాప్తంగా మరో 50 అమృత్‌భారత్ రైళ్ల తయారీని ప్రారంభించాం. గతేడాది డిసెంబర్‌లో మాల్దా, దర్భాం గా నుంచి ప్రధాని మోదీ రెండు అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించారు. ఇవేకాక మరో 150 అమృత్‌భారత్

(మిగతా 2లో)

## నూతన నేర చట్టాలపై ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం వర్క్ షాప్



**విజయవాడ, (పీఐబీ):** దేశ న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు నూతన నేర చట్టాలు దోహదపడతాయని విజయవాడ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ఆధ్వర్యంలో నూతన నేర చట్టాలపై ఏపీఎస్ ఆర్టీసీ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ఒక రోజు వర్క్‌షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు నూతన నేర, న్యాయ చట్టాలైన భారతీయ న్యాయ సంహిత , భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం జూలై 1 వ తేదీ నుండి దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చాయన్నారు. ఈ చట్టాల్లో ముఖ్యంగా ఎఫ్ఐఆర్ భౌగోళిక పరిధిని విస్తృతం చేశారని అలాగే ఈ ఎఫ్ ఐ ఆర్ ను మొబైల్ ద్వారా కూడా నమోదు చేయవచ్చన్నారు. బాధితులకు 90 రోజుల్లోపు సత్వర న్యాయం అందేలా ఈ చట్టాలు దోహదపడతాయని తెలిపారు. కొత్త చట్టాల్లో ప్రభుత్వం మహిళలు, చిన్నారులపై నేరాలకు ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్స్ అదనపు డైరెక్టర్ బి. రామకోటేశ్వరరావు మాట్లాడుతూ, నూతన చట్టాలు దేశంలోని నేర న్యాయ వ్యవస్థకు అత్యంత కీలకమని, చట్టాల ఆవశ్యకత గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.సమాచార, ప్రసార మాధ్యమాల ద్వారా, నూతన చట్టాలను ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకువెళ్లి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే నూతన చట్టాల్లోని వివిధ సెక్షన్లు, శిక్షలు గురించి ఆయన వివరించారు.

ఈ సందర్భం గా నూతన నేర చట్టాలపై విజయవాడ పత్రికా సమాచార కార్యాలయం-పిఐబి రూపొందించిన సంక్షిప్త సమాచార ప్రత్యేక సంచికను ఆకాశవాణి విజయవాడ డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఎమ్. సోమేశ్వరరావు, ఆకాశవాణి ప్రాంతీయ విభాగాధిపతి శ్రీసాయి వెంపాటి తో కలిసి వారు విడుదల చేయడంతో పాటు ఆకాశవాణి సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఆకాశవాణి విజయవాడ డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఎమ్. సోమేశ్వరరావు మాట్లాడుతూ ఆకాశవాణి సిబ్బందికి నూతన నేర చట్టాలపై అవగాహనా కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దూరదర్శన్ ప్రాంతీయ వార్తా విభాగాధిపతి డా.జి. కొండల రావు, ఆకాశవాణి, దూరదర్శన్ కార్యక్రమం విభాగాధిపతి బి. వెంకటేశ్వర్లు, పిఐబి మీడియా & కమ్యూనికేషన్ అధికారి హెన్రీ రాజ్, గుంటూరు ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ రమేష్ చంద్ర, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి ఎస్. రాము, ఆకాశవాణి విజయవాడ కేంద్రం ప్రాంతీయ వార్తా విభాగంలో పనిచేసే 26 జిల్లాల పాత్రికేయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధ్రువపత్రాల పరిశీలన తేదీలను వెల్లడించిన ఏపీపీఎస్సీ

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో వివిధ ఉద్యోగ నియామకాలకు ఎంపిక చేసిన అభ్యర్థులకు సంబంధించిన ధ్రువపత్రాల పరిశీలన తేదీలు విడుదలయ్యాయి. వీరందరికీ జులై 23 నుంచి 25వ తేదీ వరకు విజయవాడలోని ఏపీపీఎస్సీ ఆఫీస్‌లో ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తారు. ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్లుగా ఎంపికయిన అభ్యర్థులకు ఆయా తేదీల్లో ఈ ప్రక్రియను నిర్వహించనున్నారు. హోమియో మెడికల్ ఆఫీసర్ల ఉద్యోగాలకు ఎంపికయిన వారికీ కూడా ఇవే తేదీల్లో ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుంది. ఈ మేరకు అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు.

అలాగే ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను కూడా ఏపీపీఎస్సీ వెల్లడించింది. ఫుడ్ డిపార్టుమెంట్- వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి శాంపిల్ టేకర్ ఉద్యోగాల భర్తీకి ప్రాథమికంగా ఎంపిక చేసిన అభ్యర్థులకు జులై 12వ తేదీన ధ్రువపత్రాల పరిశీలన ఏపీపీఎస్సీ కార్యాలయంలో నిర్వహిస్తారు. ఈ మేరకు ఏపీపీఎస్సీ సెక్రటరీ ప్రదీప్ కుమార్ తన ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులతో పాటు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి ప్రాథమికంగా ఎంపిక చేసిన అభ్యర్థుల సెలక్షన్ లిస్ట్‌ను కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఏపీపీఎస్సీ పేర్కొంది.


**టీజీపీఎస్సీ వార్డెన్ పోస్టులకు ప్రశాంతంగా ముగిసిన రాత పరీక్ష**

తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ



గురుకులాల్లో వసతిగృహ సంక్షేమాధికారి పోస్టులకు జూన్ 24 నుంచి 29 వరకు సీబీఆర్‌టీ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు 56.94 శాతం మంది హాజరైనట్లు జీపీఎస్సీ జులై 4న ఓ ప్రకటనలో తెలిపింది. ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.45 లక్షల మంది దరఖాస్తు చేయగా, వీరిలో కేవలం 82,873 మంది మాత్రమే పరీక్షలకు హాజరైనట్లు కమిషన్ పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళాశిశు సంక్షేమశాఖల పరిధిలోని వసతి గృహాల్లో మొత్తం 562 అధికారులు, పిల్లల సంరక్షణ గృహాల్లో 19 మహిళా సూపరింటెండెంట్ పోస్టుల భర్తీకి ఈ నియమాక ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు డివిజనల్ ఎకౌంట్స్ అధికారుల (డీఏవో) పోస్టులకు 1.06 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. వీరికి జూన్ 30 నుంచి జులై 4 వరకు ఆన్‌లైన్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు కూడా భారీగా అభ్యర్థులు డుమ్మా కొట్టారు. కేవలం 33.72 శాతం మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని కమిషన్ తెలిపింది.


## 7న 'ఇస్కాన్' రథయాత్ర



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పూరీ తరహాలోనే ఈ నెల 7న విశాఖలో 'ఇస్కాన్ సాగర్ నగర్ శాఖ' ఆధ్వర్యంలో రథయాత్ర నిర్వహించనున్నట్టు ఆ సంస్థ నగరాధ్యక్షులు సాంబదాసు తెలియజేశారు. నగరంలోని ఓ హోటల్లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 16ఏళ్లగా దిగ్విజయంగా యాత్రను నిర్వహిస్తున్నామని, ఈ సారి యాత్రకు ఏపీ హోంమంత్రి అనిత, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ఇతర ప్రముఖులు హాజరు కానున్నట్టు తెలిపారు. ఆదివారం సాయంత్రం 4గంటలకు తీరంలోని వుడా పార్కు నుంచి వైఎంసీఏ, రామకృష్ణ మిషన్, కాళీమాత ఆలయం మీదుగా గురజాడ కళాక్షేత్రం వరకు రథయాత్ర ఉంటుందని, స్వామి వారికి 1008 రకాల వంటకాలతో ప్రసాదం సమర్పిస్తామని తెలిపారు. మాతాజీ నితాయి సేవిని మాట్లాడుతూ 1967లో పూరీలో ప్రారంభమైన

(మిగతా 2లో)

## అనాలోచిత పాలన వల్లే అమరావతి రాజధాని శిథిలావస్థకు చేరింది



అమరావతి : ఓ నాయకుడు అనాలోచిత పాలన వల్ల అమరావతి రాజధాని శిథిలావస్థకు చేరిందని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. శుక్రవారం రాజధాని ప్రాంతం లో ఆయన పర్యటించారు. అసంపూర్తిగా ఉన్న మీడియా, గ్రంథాలయం, డైనింగ్ హాళ్లను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని సీఆర్‌డీఏ కమిషనర్‌ను ఆదేశించారు.

అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్పీకర్ మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం కనీసం అసెంబ్లీ భవనాలకు సున్నం కూడా వేయించలేక పోయిందని విమర్శించారు. చంద్రబాబు పాలనలో ఏపీ అసెంబ్లీ భవనం, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లను హైదరాబాద్ కంటే బ్రహ్మాండంగా నిర్మించారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్ల భవన సామగ్రిని దొంగిలించారని

(మిగతా 2లో)



(మొదటి పేజీ తరువాయిలు)

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ

కేంద్రం నుంచి ఆర్థిక భరోసా అందిస్తామని నిర్మలా సీతారామన్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏపీకి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎన్డీయే ఎంపీలు పాల్గొన్నారు.

## ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు కవాతును పరిశీలించిన విశాఖ నగర కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి

లేదా ఎస్ఎంఎస్ ద్వారా, వాట్సాప్ ద్వారా కూడా తెలియజేయవచ్చు అని తెలిపారు. ఏదైనా అవసరమైన సామాగ్రి లేదా వస్తువు దాని వలన మన పనితీరు మెరుగుపడుతుంది అనీ , వేరే శాఖలో కానీ వేరే రాష్ట్రం లేదా దేశం వినియోగిస్తున్న ఒక పరికరం లేదా సేవా దాని వలన సిబ్బందికి, పోలీసు శాఖకు పూర్తిగా ఉపయోగపడే ఏదైనా మీకు తెలిసుంటే ఆలోచించి నాకు తెలియజేయమని తెలిపారు. అదే విధముగా మీకు అవసరమైన సమయంలో శెలవు ఇవ్వకపోయినా, మీకు రావలసిన బకాయిలు ఏవైనా ఇవ్వకపోయినా, ఏవైనా పెండింగ్ లో ఉన్నా, డిపో లో ఏదైనా సమస్య ఉన్నా, ఎవరైనా ఇబ్బందిపెట్టినా నాకు పై నంబరు ద్వారా తెలియజేయండి , మీరు అందరూ గుర్తు పెట్టుకోండి మీ సమస్య అంటే నా సమస్య.. మీరు హాయిగా ఉంటే నేను హాయిగా ఉంటాను అని తెలిపారు. నేను ఉన్నంత వరకూ మీకు ఎవరూ ఇబ్బంది పెట్టడానికి ధైర్యం చేయకూడదు అనీ, ఎండనకా, వాననక మీరు 24/7 విధులు నిర్వహిస్తారని అందువలన మీరు ఏ ఇబ్బందీ, బాధ పడకుండా ధైర్యముగా ఉండాలనీ, మీకు అందరికీ మంచి జరగాలనీ తెలిపుతూ కార్యక్రమం ముగించారు.

## భారీగా పెరగనున్న జనరల్ కోచ్‌లు : అశ్వినీ వైష్ణవ్

రైళ్ల తయారీ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ఏడాది వేసవి రద్దీని తగ్గించేందుకు దేశవ్యాప్తంగా పదివేల ప్రత్యేక రైళ్లను నడిపాం. రైల్వేల 'సేవలు, భద్రత, పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు కసరత్తు చేస్తున్నాము.' అని ఆయన అన్నారు. గతేడాది 5,300 కొత్త రైల్వే ట్రాక్‌లను జోడిస్తామని, ఈ ఏడాది కూడా 800 కిలోమీటర్ల పైగా ట్రాక్‌లను జోడిస్తామని రైల్వే మంత్రి తెలిపారు. కవాచ్ సిస్టమ్ అమలు చేసే ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని మంత్రి వైష్ణవ్ తెలిపారు.

కాగా, గతేడాది జూన్ 2వ తేదీన ఒడిసాలోని బాలాసోర్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు 300 మంది మృతి చెందారు. వెయ్యిమందికి పైగా గాయాలపాలయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్షాల్ని విమర్శించారు. రైల్వే ఉద్యోగులను ప్రతిపక్షాలు డిమోటివేట్ చేస్తున్నారు. ప్రమాదం జరిగినప్పుడు పాత వీడియోలను సర్క్యులేట్ చేసి రైల్వే ఉద్యోగులకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. రైల్వేల్లో ఉన్న చిన్న సమస్యల్ని ప్రతిపక్ష నేతలు పెద్దవి చేస్తున్నారు. ఈ విషయంలో రైల్వే ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. అని రైల్వే మంత్రి అన్నారు.

## 7న 'ఇస్కాన్' రథయాత్ర

జగన్నాథ స్వామి రథయాత్రను ఇప్పుడు ఇస్కాన్ ఆధ్వర్యంలో 250 దేశాల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. స్వామివారికి హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తామన్నారు. రథయాత్ర రోజున విద్యార్థుల విచిత్ర వేషధారణ ప్రత్యేకమన్నారు. గురజాడ కళా క్షేత్రం వద్ద స్వామి వారి విశేషాల్ని భక్తులకు వివరిస్తామన్నారు. స్వామివారికి విశేష అలంకరణ ఉంటుందన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎంపీ రాజశేఖర్ మాట్లాడుతూ రథయాత్ర రోజున కనీసం 4వేల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరిస్తాయన్నారు. అందరికీ అన్న ప్రసాదాలుంటాయని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇస్కాన్ అర్చకులు సభ్యులు పాల్గొన్నారు.

## అనాలోచిత పాలన వల్లే అమరావతి రాజధాని శిథిలావస్థకు చేరింది

ఆరోపించారు. ఐదేండ్ల పాటు పనులు చేపట్టకపోవడంతో తిరిగి పనుల పూర్తికి అధనంగా మరో 3వందల కోట్ల ఖర్చు అవుతుందని పేర్కొన్నారు. ఇందుకు కావాల్సిన నిధులను సీఎం దృష్టికి తీసుకెళ్లి 9 నెలల్లో క్వార్టర్లను సభ్యులకు అందజేసే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. అందరం కలిసి రాజధానిని నిర్మించుకుని ప్రజలకు అంకితమివ్వాలని కోరారు.

## కొత్తగా వచ్చే పారిశ్రామికవేత్తలతో ఫ్రెండ్లీగా ఉండండి: ఏపీ మంత్రి నారా లోకేశ్

ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు ఉండవల్లిలోని తన నివాసంలో కీలక సమీక్ష చేపట్టారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల ప్రస్తుత స్థితి, రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై ఉన్నతాధికారులతో చర్చించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలతోపాటు కొత్తగా రావడానికి ఆసక్తి చూపే పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంపొందించడానికి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో కొత్తగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలను ఆకర్షించడానికి మెరుగైన విధానాలతో నూతన ఐటీ పాలసీని తీసుకురానున్నామని, ఇందుకోసం పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల పర్యవేక్షణకు గతంలో (2019కి ముందు) ఉన్న పోర్టల్ ను మరింత మెరుగ్గా తీర్చిదిద్ది అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. విశాఖపట్నంలో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్లగ్ అండ్ ప్లే ఇన్ ఫ్రాస్ట్రక్చర్ పై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.

అదేవిధంగా విశాఖ, పరిసరాల్లో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ఆసక్తి చూపే పారిశ్రామికవేత్తలకు ఏమేరకు భూమి అందుబాటులో ఉందో పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల కార్యదర్శి కోన శశిధర్, జాయింట్ డైరెక్టర్ (ప్రమోషన్స్) సూర్జిత్ సింగ్, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో అనిల్ కుమార్, ఏపిటా జనరల్ మేనేజర్ విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమత కళాశాలలో 'పరిశుభ్రత పక్షం'




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమత కళాశాల ఎన్.ఎస్.ఎస్ మరియు భారతీయ పెట్రోలియం మరియు శక్తి సంస్థాన్ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో 'పరిశుభ్రత పక్షం,' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ పెట్రోలియం మరియు శక్తి సంస్థాన్ విశ్వ విద్యాలయం రిజిస్టర్ శ్రీ రాంపాల్ ద్వివేది కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూలై 1 నుంచి జూలై 15 వరకు జరిగే పరిశుభ్రత పక్షం లో భాగంగా ఈరోజు స్థానిక బిసి వెల్ఫేర్ ఆఫీసు నుంచి అప్పుఘర్ వరకు ఉన్న పరిసరాలను సందర్శించి వారికి పరిశుభ్రత గురించి అవగాహన కలిగించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో కళాశాల డీన్ & కరస్పాండెంట్ డాక్టర్ .ఎస్. విజయ రవీంద్ర, మరియు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస రావు, జి.రామకృష్ణ, ఎన్.ఎస్.ఎస్ పి.ఓ లు డాక్టర్ బి. రాజేష్ కుమార్, జి.రామ కృష్ణ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్నాధపురం ఆసుపత్రి లో రెగ్యులర్ వైద్యాధికారిణి నియమించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ జగన్నాధపురం ఆసుపత్రిలో రెగ్యులర్ డాక్టర్ని నియమించాలని జిల్లా వైద్యాధికారిని పార్వతి కిపట్టణ సిపిఎం కమిటి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ,పాకల సన్యాసిరావు,బంకురు సూరిబాబు మాట్లాడుతూ పట్టణంలో జగన్నాధపురం యు పి హెచ్ సి ఆసుపత్రిలో ప్రతిరోజు 50 మంది నుంచి 100 మంది వరకు రోగులు ఓపి విభాగంలో తమ అనారోగ్య సమస్యలు గూర్చి వస్తుంటారని పేషెంట్స్ ని చూడడానికి డాక్టరు లేకపోవడం వలన రోగులు ఇబ్బంది పడుతున్నారని, ప్రస్తుత డెప్యుటేషన్ డాక్టర్ ఎన్వి విద్యా కుమార్ అందుబాటులో ఉండడం లేదని ఇలాంటి ఆసుపత్రిలో వైద్యుని కొరత ఉందని రోగులకి ఇబ్బంది లేకుండా రెగ్యులర్ డాక్టర్ని నియమించాలని లేదా ఉన్న డాక్టర్ని రెగ్యులర్ చేయాలని కోరారు.ఆమె సానుకూలంగ స్పందించి సమస్య పరిష్కరిస్తామని అన్నారు.

# కియా కంపెనీలో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర ప్రదేశ్ నైపుణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కియా కార్ల కంపెనీలో ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నామని జిల్లా నైపుణాభివృద్ధి అధికారి జి. ప్రశాంత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అభ్య ర్థులు 18 నుండి 25 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. అభ్య ర్థులు డిప్లమో, బిటెక్ విద్యార్హత కలిగి ఉండాలని చెప్పారు. పురుషులు మాత్రమే దరఖాస్తు చేయాలని పేర్కొ న్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.17500 నెలకు జీతం చెల్లిస్తారని చెప్పారు. అనంతపురం జిల్లా పెనుగొండలో శిక్షణ అందిస్తారని అనంతరం ఉద్యోగాలలో నియమిస్తారని అన్నారు. పూర్తి వివరాలకు 63046 34447, లేదా 93963 38105 ఫోన్నంబర్లలో సంప్రదించాలని సూచించారు. డిప్లమో, బి.టెక్ అన్ని బ్రాంచీల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

శనివారం 06-07-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

పంచాంగం

| | |
|---|---|
| తిథి | : శు. పాడ్యమి తె. 03.17 |
| నక్షత్రం | : పునర్వసు తె. 05.10 |
| వర్జ్యం | : సా. 04.51 ల 06.09 |

## యువ జీవన సేవా సంఘం ద్వారా ఆర్థిక సాయం



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): నిర్భాగ్యులకు, నిస్సహాయులకు తమ వంతు సహాయం అందించడమే యువ జీవన సేవా సంఘం లక్ష్యమని ఆ సంఘం అధ్యక్షులు కదుల్ల మధు అన్నారు. చింతపల్లిలోని సాయి నగర్ వీధికి చెందిన కుందుర్తి అప్పలనరస కుమారుడు మధు(33) గత నెలలో అనారోగ్యంతో మృతి చెందగా పుత్ర వియోగంతో ఆ తల్లి నిస్సహాయురాలిగా మిగిలింది. చేతికంది వచ్చిన కొడుకు కళ్ళముందే మరణించడంతో కుటుంబ పోషణకై ఆర్థికంగా ఇబ్బంది పడసాగింది. ఇది గమనించిన యువ జీవన సేవా సంఘం అధ్యక్షులు, సభ్యులు ఆమెకు ఓదార్పునిస్తూ 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని గురువారం నాడు ఆమె ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా సేవా సంఘం అధ్యక్షులు మధు మాట్లాడుతూ తమకు తోచినంతలో తమ సంఘం తరఫున ఆమెకు ఆర్థిక తోడ్పాటు నందివ్వగలిగామని, సమాజంలో ఇలాంటివారు అనేకమంది ఉన్నారని, ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ఇతరులకు మేలు చేయడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం ఉపాధ్యక్షుడు ఎల్ శివ, సెక్రటరీ డి చినబాబు, సభ్యులు పి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 75 స్వయం సహాయక సంఘాలకు రూ.మూడు కోట్ల ఆర్థిక సాయం



పాడేరు, (విశాఖ సమాచారమ్): శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించిన మీకోసం (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) కార్యక్రమంలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో పాడేరు మండలంలోని 75 స్వయం సహాయక సంఘాల ప్రతినిధులకు మూడు కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులతో మాట్లాడిన కలెక్టర్ వారు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొనే తీరును ఆరా తీసారు. ప్రతినిధులు స్పందిస్తూ కూరగాయల, చిల్లర సరుకుల, బట్టల వ్యాపారాలు చేసుకుంటామని వివరించారు. మరికొందరు వారపు సంతలలో అవసరమైన నిత్యావసర సరుకులు అమ్ముతామని చెప్పారు. గిరిప్రజలకు ఆర్థిక, ఆరోగ్య అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ వారపు సంతలలో దళారులు నాణ్యత లేని సరుకులు, కల్తీ సరుకులు అధిక ధరలకు అమ్ముతు గిరిజన వినియోగదారులను మోసం చేస్తున్నట్లు గుర్తించామని, స్వయం సహాయక సంఘాల ద్వారా మంచి నాణ్యతతో కూడిన కల్తీ లేని సరుకులు అమ్మితే స్వయం సంఘాలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కల్తీ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపాల్సిన ఆవసరం ఉందన్నారు. పౌరసరఫరాల శాఖ విజిలెన్సు అధికారులు, ఆహార కల్తీ నియంత్రణ అధికారులు పంచాయతి కార్యదర్శులతో బృందాలు ఏర్పాటు చేసి అటువంటి షాపులపై దాడులు నిర్వహింపజేసి తగు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డిని ఆదేశించారు. అదేవిధంగా ఆయా సంతలలో స్వయం సహాయక సంఘాలకు కొన్ని షాపులు కేటాయించి వారిని ప్రోత్సహించాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ ను ఆదేశించారు. పంచాయతీ తరుపున వ్యాపారుల నుండి అధిక మొత్తాలు సేకరించి పంచాయతీలకు చెల్లించకుండా దళారులు తీసుకుంటూ పంచాయతి ఆదాయానికి గండి కొడుతున్నట్లు కూడా తన దృష్టికి వచ్చిందని, ఇటువంటి సంఘటనలు జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని, స్వయం సహాయక సంఘాలకు అండగా నిలవాలని కలెక్టర్ సూచించారు. స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన షాపుల వద్ద ధరల పట్టికతో పాటు కల్తీ లేని నాణ్యమైన వస్తువులు అమ్ముతున్నట్లు తెలియజేసే బోర్డులు ఏర్పాటు చేయాలని, క్రమంగా గిరి ప్రజలను ఆర్థిక, ఆరోగ్య అక్షరాస్యత వైపు మళ్ళించాలని కలెక్టర్ వివరించారు.

**టెంకలబంద గ్రామస్తులను అభినందించిన కలెక్టర్**

అనంతగిరి మండలం కివర్ల పంచాయతి పరిదిలోగల టెంకలబందకు చెందిన గోవింద్ ఆధ్వర్యంలో కొంతమంది గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ను కలసి వారి గ్రామంలో చిన్నారులు సరైన తరగతి గది లేక ఇబ్బందులు పడుతున్నారని, వారి సౌకర్యార్థం శ్రమ దానం చేసి ఒక షెడ్ నిర్మించామని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామస్తుల చర్యను కలెక్టర్ అభినందించారు. ఈ నేపధ్యమలో ఆ పాటశాల ప్రారంభానికి కలెక్టర్, పిఒ లను గ్రామస్తులు ఆహ్వానించగా కలెక్టర్ తన సమ్మతిని తెలిపారు.

# శిథిలమైన వంతెన మీద ప్రయాణం దినదిన గండం



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): శిథిలావస్థకు చేరిన వంతెన మీద ప్రయాణం దినదిన గండంగా ఉందని, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఆ వంతెనను తొలగించి నూతన వంతెనను పునర్నిర్మించాలని బెన్నవరం సర్పంచ్ బచ్చలి సన్యాసమ్మ ఆధ్వర్యంలో కొత్తపాలెం, కిముడు పల్లి పంచాయతీ ప్రజలతో కలిసి గురువారం నాడు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోతుగడ్డ నుండి బెన్నవరం రహదారికి మధ్యలో ఉన్నటువంటి వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాదపుటంచులో ఉందని, ఆయా పంచాయతీలకు రేషన్ బియ్యం తీసుకువచ్చే లారీలు, ప్రయాణికులను చేరవేసే ఆటోలు, పాదచారులు నిత్యం ఈ వంతెన మీద నుండే రాకపోకలు సాగిస్తుంటారని, అంతేకాకుండా పర్యాటక ప్రాంతమైన లంబసింగి, తాజంగి సందర్శించే పర్యాటకులు ఈ వంతెన మీదుగానే పాడేరు చేరుకుంటారని, కానీ గత కొంతకాలంగా కురుస్తున్న వర్షాలకు వంతెన శిథిలావస్థకు చేరి ఎప్పుడు పడిపోతుందో తెలియని స్థితిలో ఉందని ఆయనకు వివరించారు. శిథిలమైన వంతెన స్థానంలో కొత్తగా వంతెనను నిర్మించాలని ఈ సందర్భంగా ఆయనను కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లుడు నారాయణ మూర్తి, మరిగేల చంటిబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ సమాచారమ్

శనివారం 06-07-2024


## ఎంత చదువుకున్నా ఇంటి చాకిరి తప్పదాయే!

పురుషాధిక్యత ప్రపంచంలో "కెరీర్" ను త్యాగం చేస్తున్న అమ్మాయిలు!! (హరిబాబు బలివాడ)

మా అమ్మాయి జె ఎన్ టి యు లో గోల్డ్ మెడలిస్ట్...అమెరికా కంపెనీలో ఉద్యోగం చేస్తుంది... తగిన వరుడు దొరకడంలేదు...ఇది తల్లి దండ్రుల ఆవేదన!! మా అమ్మాయి సంవత్సరానికి పది లక్షల జీతం సంపాదిస్తున్నారు....కానీ ఆమె కెరీర్ ఎంచుకునే అధికారం అత్తరింట్లో ఉండదు...అది చాల మంది పేరంట్లు అంటున్న మాట!! ఆమె అత్యున్నత ఉద్యోగం లో క్యాంపస్ సెలక్షన్ లో ఎంపిక కాగానే తల్లి దండ్రులు ఆనందంగా ఉప్పొంగి పోతారు...మొదటి జీతం అమ్మా నాన్న చేతిలో పెట్టి ఆశీర్వాదం తీసుకోగానే వాళ్ళ కళ్ళల్లో నీళ్ల సుడులు తిరుగుతాయి..."అమ్మాయి మగ పిల్ల వాడు అయితే బాగుండేది" అని వాళ్ళు మనసులో అనుకుంటారు...అక్కడి నుండి లింగ వివక్ష మొదలు అవుతుంది!! ఇక వారి చదువుకు, ఉద్యోగానికి దగ్గ వరుడు దొరకడం లేదు...ఒక వేళ ఉన్నా అమ్మాయికి వరుడు నచ్చడం లేదు!! వెతికి వెతికి విసుగుతున్న తల్లి దండ్రులు...చివరికి దొరికిన సంబంధం వారు పెట్టే "అంక్షలకు" తల ఒగ్గుతున్నారు...మూడేళ్ల తరువాత ఉద్యోగం మానేసి పిల్లా పాపలతో ఇంటి పట్టునే ఉండాలి అని చెప్పే "నిబంధన" తో ఆడపిల్లకు ఆర్థిక స్వాతంత్ర్యం పోతుంది!!తెలుగు రాష్ట్రలలో కాదు మొత్తం భారతీయ మహిళల పరిస్థితి ఈ విధంగానే ఉంది...ఈ నాటి యువతి తమ జీవిత భాగస్వాములకన్నా ఎక్కువ చదువుకుంటారు. కానీ తమ భర్త కన్నా తక్కువ జీతం తో పని చేయాలి...మంచి కెరీర్ జాబ్ వచ్చిన భర్త "ఇగో" ప్రాబ్లమ్ వల్ల గొప్ప ఉద్యోగం చేయలేక పోతుంది...దీనికి కారణం..

"లింగ" వివక్ష, "కుల" పరిమితులు.. తక్కువ శ్రమశక్తి ఉన్న ఉద్యోగం చేయాలని భర్తలు వత్తిడి చేయడం ప్రధాన కారణాలు!

భారతీయ మహిళల్లో పెరుగుతున్న విద్యా స్థాయిల వాళ్ళ సమానంగా చదువుకున్న జీవిత భాగస్వాములను వెతకడానికి తల్లి తండ్రులు వారికి అధికారం ఇవ్వడం లేదని ఒక అధ్యయనం తెలిపింది.1970 మరియు 2020 ల మధ్య వివాహాలను పోల్చి చూస్తే, ఉన్నత విద్యావంతులైన మహిళలు తక్కువ చదువుకున్న పురుషులను వివాహం చేసుకున్నారని, కాని ఎక్కువ విద్యార్హత ఉన్నా కూడా రాజీ పడి వివాహం చేసుకున్నారని అధ్యయనం కనుగొంది... ఈ పరిశోధనలు మహిళల వివాహం మరియు విద్య మధ్య సంబంధాలపై ప్రపంచ పోకడలను ధిక్కరిస్తున్నాయి.. బలమైన లింగ వివక్ష, కుల పరిమితులు, తక్కువ శ్రమశక్తి గల ఉద్యోగాలు ఎంచుకొమ్మనే వత్తిడి వల్ల ఆడపిల్ల చదువుకు అర్థం లేకుండా పోతుంది..!

ఉన్నత విద్యావంతులైన భారతీయ మహిళలు తక్కువ చదువుకున్న కాని ఎక్కువ విశేష కుటుంబాల నుండి వచ్చిన పురుషులను వివాహం చేసుకోవడం వల్ల ఆ కాపురాల్లో అలజడి లేదు!! ఇండియా హ్యూమన్ డెవలప్‌మెంట్ సర్వే ఆధారంగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి...భర్తల కన్నా ఎక్కువ చదువు ఉద్యోగం చేస్తున్న.అమ్మాయిలు... పిల్లల పెంపకం కోసం ఇంటి పట్టున ఉండాలి అనే వత్తిడులు వస్తున్నాయి.. గత ఆరు దశాబ్దాలలో భర్తల కంటే వారి భార్యలు ఎక్కువ విద్య, వివిధ విద్యా స్థాయి లో మంచి ఉద్యోగం కలిగిన జంటల నిష్పత్తి 1990 లలో 90% నుండి 2000 లలో 60% కి తగ్గింది. తక్కువ విద్యతో పురుషుడిని వివాహం చేసుకున్న వివాహాల నిష్పత్తి 1970 లలో 10% నుండి 2016 వరకు 40% కి పెరిగింది!

అమ్మాయిల భావ స్వేచ్ఛ పెళ్ళి అయిన మరుక్షణంలో మటుమాయ అయిపోతుంది... అత్తారింటికి వెళ్ళాకా వారి కట్టుబాట్లు, ఆచారాలు వల్ల వారు చదువుకున్న చదువు వంటింటి కి పరిమితం అవుతుంది...పెళ్లి అయ్యాకా రెండేళ్ళు చట్ట పట్టాలు వేసుకు తిరిగే జంటలు మూడో ఏడు వచ్చెసరికి పిల్లలు కావాలను కోవడం...తరువాత వారి పెంపకం...ఇక అంతే... ఏడాది గ్యాప్ వాళ్ళ అమ్మాయికి ఉద్యోగ ధ్యాస పోయి..సంసార యావ మొదలు అవుతుంది...ఇదే అదనుగా భర్త, పిల్లల కేరీర్ అంటూ నస పెట్టడం వల్ల కల్పవృక్షం లాంటి ఉద్యోగం మెదలు చెదలు పడుతుంది...ఇక ఆడపిల్ల జీవిత ఆశయ శిఖరాలు కూలిపొతాయి...ఐదేళ్ళకు త్రిబెడ్ రూమ్ ప్లాట్ నుండి డబుల్ బెడ్ రూమ్ కు మారుతారు...ఆడపిల్లకు సంపాదన లేక భర్తను అడిగే స్థాయికి వస్తుంది...క్యాంపస్ సెలక్షన్ లో ఎంపికైన తెలివి గల అమ్మాయి...పదేళ్ల లో చదువుకున్న చదువును, కంప్యుటర్ పరిజ్ఞానాన్ని వదిలి ఇంట్లో చీరలు అమ్ముకునే స్థితికి వస్తుంది... కారణం లింగ వివక్ష!! ఇప్పుడు చైతన్యం వచ్చింది అని చెప్పుకునే అమ్మాయిల్లో ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టి ఉద్యోగ గడపకు దూరం అవుతుంది...దానికి తోడు..ఇండియా లో విదేశీ కంపెనీ ల జోరు వల్ల "రాత్రి ఉద్యోగం" వచ్చింది...ఆడపిల్ల సుకుమారమైన జీవితాలు నైట్ జాబ్స్ లో ఇమడలేక పోతున్నారు...ఇవే కాక ఉద్యోగ అభద్రత భావం వల్ల ఉద్యోగాలు ఎప్పుడూ ఊడి పోతాయో తెలియక తమ చదువుకు సంబంధం లేని మరో ఉద్యోగం చేస్తూ, ఉరుకుల పరుగుల జీవితంలో ఆవేదన భరిత జీవితం అనుభవిస్తున్నారు...!


## CHANGE OF NAME

I, **ATMAKURI MADHAVI,** W/o **ATMAKURI SARVESWARA RAO** previously called **BONDADA MANGAMMA,** Resident of Flat no. 10064, MVR City, Madhuravada, Visakhapatnam, Now changed my name from **BONDADA MANGAMMA** to **ATMAKURI MADHAVI.** Henceforth I will be called as **ATMAKURI MADHAVI** for all purposes.


## కుళాయిల పైపులైన్లు మార్చండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెంలోని చినరామస్వామి కోవెల వెనుక ఉన్న జీవీఎంసీ ఏర్పాటుచేసిన మినీ వాటర్ ట్యాంక్ నీటి కుళాయిల పైపులైన్లు, దేవుడుతోట విల్లూరి అక్కయ్య నాయుడు గారి వీధి మొండెగూడెం విల్లూరి జోగి నాయుడు గారి వీధి పైపు లైన్లు పూర్తిగా పాడై ప్రజల వినియోగంలో లేకుండా పోవడం వల్ల నీటి సమస్య తీవ్రంగా ఉందని పాత 23వ వార్డు అధ్యక్షుడు బొడ్డేడ మురళి ఆ సమస్యను టిడిపి జీవీఎంసీ80వ వార్డు అధ్యక్షులు బొడ్డేడ జోగినాయుడు దృష్టికి తీసుకు వెళ్లారు. సంబంధిత అధికారి ఏఈతో మాట్లాడి కొత్త పైపులైన్లు మంజూరు చేసి వెంటనే సమస్యను పరిష్కారం చేయవలసిందిగా ఆ ఏరియాలన్నీ తిరిగి ఏఈ కి సమస్యను జోగి నాయుడు చూపించి కొత్త టెండర్లు లో ఈ ఫైల్ మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజల నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఏఈనీ కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు విల్లూరి రమణబాబు బుద్ధ ఈశ్వరరావు సూరిశెట్టి రాముడు కాండ్రేగుల బుజ్జి కర్రి శివ దాడి త్రినాద్ డి చిన్నోడు మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కె.విజయను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సాధారణ ఐఏఎస్ ల బదిలీల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పలువురు ఐఏఎస్ లను బదిలీ చేయగా అనకాపల్లి జిల్లా కు కె.విజయ,ను నూతనంగా నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసింది. అనకాపల్లి జిల్లా కలెక్టర్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ మురళి కృష్ణ, అదనపు ఎస్పీ విజయ భాస్కర్ మరియు జిల్లా పోలీసు అధికారులు కలెక్టరేట్ నందు మర్యాద పూర్వకంగా కలిసి, మొక్కలను, పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

## గ్రీన్ సిటీ లో శ్రీ శ్రీ శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి వారి 13 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం జనసేన విశాఖ నగర అధ్యక్షులుదక్షిణ నియోజవర్గ శాసన సభ్యులు గ్రీన్ సిటీ, యాదవ జగ్గరాజు పేట ప్రాంతంలో కొలువు తీరిన శ్రీ లక్ష్మి అండాళ్ సమేత శ్రీ వైభవ వేంక టేశ్వర స్వామి వారి దేవస్థానం లో శ్రీ శ్రీ శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి వారి 13 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. స్వామి వారి దర్శనం చేసుకొని, స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం స్వామి వారి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రహ్మాండ నాయకుని సేవలో ప్రతి సంవత్సరం పాల్గొనే అవకాశం కల్పిస్తున్న వైజాగ్ ప్రొఫైల్ వారికి , కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైజాగ్ ప్రొఫైల్ గ్రూప్ వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు,మోహిత్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ జగన్నాథ స్వామి నూతన కమిటీ సభ్యులను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే పీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన జగన్నాథ స్వామి దేవస్థానం చైర్మన్ దాడి బుజ్జి (వైభవ్) మరియు నూతన కమిటీ సభ్యులు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పీ పీలా గోవింద సత్యనారాయణను మర్యాద పూర్వకం గా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులను ఆయన సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్నాథ స్వామి రథయాత్రను దిగ్విజయంగా నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర, బొడ్డేడ జోగినాయుడు, మాదంశెట్టి నీలబాబు, పచ్చి పచ్చికొర్ల రాము, దాడి వాసు, యల్లపు శ్రీను, వేగి కృష్ణ, కర్రీ నాయుడు, ఎస్. భానుచందర్ (అఖి), రియాజ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ దాఖలు మరింత సులభం

### భారతదేశపు మొట్టమొదటి మొబైల్ యాప్‌ను ప్రారంభించిన మై ఐటీ రిటర్న్

mylTreturn
Safe, Accurate Tax Filing

**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** భారతీయులు తమ ఆదాయపు పన్ను రిటర్న్ లను దాఖలు చేయడాన్ని స్కోరిడోవ్ సులభతరం చేసింది. www.mylTreturn.com వెనుక ఉన్న వినూత్న శక్తి విప్లవాత్మకం గా రూపొందించిన తమ సరికొత్త మొబైల్ యాప్‌ను ప్రారంభించడం పట్ల ఉత్సాహంగా ఉంది. ఈ వినూత్న యాప్ భారతదేశంలోనే మొట్టమొదటిది. వినియోగదారులు ఎలాంటి భౌతిక పత్రాలను అప్‌లోడ్ చేయన వసరం లేకుండా వారి స్మార్ట్ ఫోన్‌ల నుండి నేరుగా పన్నులను ఫైల్ చేయడానికి వీలు కల్పిస్తుంది. మొ త్తం ప్రక్రియను క్రమబద్ధీకరిస్తుంది. మును పటి కంటే వేగంగా, మరింత సమర్థవంతంగా చేస్తుంది.

**పన్ను ఫైలింగ్‌లో గేమ్-ఛేంజర్**

mylTreturn యాప్ పన్ను రిటర్న్ ఫైలింగ్‌ను నిర్వహించే విధానాన్ని మారుస్తోంది. mylTreturn యాప్ వినియోగదారుని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. రాతపని ఇబ్బందులను తొలగిస్తుంది. పన్ను దాఖలు చేయడాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకువస్తుంది. స్మార్ట్ ఫోన్‌లో కేవలం కొన్ని ట్యా ప్‌లతో, తమ ఇల్లు లేదా ఆఫీసు నుండి పన్ను రిటర్న్ ను పూర్తి చేయవచ్చు. దీని వాడుకలో సౌలభ్యం mylTreturn యాప్‌ను ఈ రంగంలో సంచలనం కలిగించేదిగా చేస్తుంది.

స్కోరిడోవ్ వ్యవస్థాపకుడు సాకార్ యాదవ్, ఈ కొత్త యాప్ గురించి మాట్లాడుతూ, "ఈ సంచలనాత్మక యాప్‌ను భారతదేశానికి పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. mylTreturn లో పన్ను దాఖలును సులభంగా, సురక్షితంగా, సమర్థవంతంగా చేయడమే మా లక్ష్యం. ఈ యాప్ ఆ ఆశయానికి నిదర్శనం. వినియోగదారు డేటా భద్రతను నిర్ధారిస్తూ, వారికి సాధ్యమయ్యే గరిష్ట వాపసును అందిస్తూ మొత్తం ప్రక్రియను సులభతరం చేసే విశిష్ట పరిష్కారాన్ని ఇది అందిస్తుంది.

## రథయాత్ర సందర్భంగా 315 ప్రత్యేక రైళ్ళు ఏర్పాటుచేసిన ఈస్టుకోస్టు రైల్వే

తదుపరి రథయాత్రను దృష్టిలో ఉంచుకుని, రైలు ద్వారా పూరీకి వచ్చే భక్తులకు సౌకర్యాన్ని కల్పించాలని రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

రథయాత్ర ప్రత్యేక రైళ్ల భద్రత, భద్రత మరియు అదనపు సేవలు, భారీ జనసమూహాన్ని దృష్టిలో ఉంచుకుని స్టేషన్ ఆవరణలో పారిశుధ్యం మరియు పరిశుభ్రతతో పాటు ప్రణాళిక చేయబడ్డాయి.

ప్రయాణీకుల సమస్యలను అలాగే రైలు కార్యకలాపాలను సజావుగా నిర్వహించడానికి ఒక రౌండ్-ది-క్లాక్ కంట్రోల్ రూమ్ తెరవడం. స్టేషన్‌లో సమర్థవంతమైన ప్రకటనలు మరియు అదనపు టిక్కెట్ బుకింగ్ కౌంటర్ల ద్వారా టిక్కెట్లను సజావుగా పంపిణీ చేయడంపై దృష్టి పెట్టాలి. మార్గంలో స్టేషన్లలో ట్రాఫిక్ & ఇతర ఏర్పాట్లు మరియు సౌకర్యాలపై దృష్టి సారించారు.

ECoR రథయాత్ర ఏర్పాట్లకు విస్తృతంగా సిద్ధం చేసింది. రథయాత్ర సమయంలో రైల్వేలు అమలు చేయాల్సిన చర్యలు - క్రౌడ్ మేనేజ్‌మెంట్, రైలు సమాచార వ్యవస్థ/ఎంక్వైరీ కౌంటర్లు, వీడియో వాల్స్ డిస్‌ప్లే, మొబైల్ యాప్‌లో యుటిఎస్, అదనపు టిక్కెట్ బుకింగ్ కౌంటర్లు మరియు మొబైల్ టికెట్ కౌంటర్లు, యాత్రికుల నిరీక్షణ ప్రాంతం/షెడ్ మరియు మేళా షెడ్. 15000 మంది యాత్రికులు & భక్తులు, భద్రతా ఏర్పాట్లు, క్యాటరింగ్ & హాస్పిటాలిటీ, వైద్య సదుపాయాలు & అంబులెన్స్, అలాగే విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, పరిశుభ్రత, భద్రత, తాగునీరు మరియు ప్రయాణీకుల సౌకర్యార్థం తగినంత మరుగుదొడ్లు. పండుగ సందర్భంగా పూరీకి 15 లక్షల మంది ప్రయాణికులను చేరవేయాలని రైల్వే లక్ష్యంగా పెట్టుకుంది. ఇది కాకుండా, AI ఆధారిత డైనమిక్ షెడ్యూలింగ్ సిస్టమ్‌ను ఉపయోగించి ప్రత్యేక రైళ్లు నడపబడతాయి.

**ప్రత్యేక రైళ్లు:**

ఒడిశాలోని దాదాపు అన్ని ప్రాంతాల నుండి మరియు ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్ వంటి పొరుగు రాష్ట్రాల నుండి రైల్వే 315 కంటే ఎక్కువ ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ ప్రత్యేక రైళ్లను నడపడానికి పెద్ద సంఖ్యలో అదనపు కోచ్‌లను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఆహ్లాదకరమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని నిర్ధారించడానికి రైళ్లను శుభ్రపరచడం మరియు నీరు పోయడం కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేయబడ్డాయి. AI ఆధారిత డైనమిక్ షెడ్యూలింగ్ సిస్టమ్‌ను ఉపయోగించి ప్రత్యేక రైలు కూడా నడుస్తుంది.

**అదనపు టిక్కెట్ కౌంటర్లు:**

పెద్ద సంఖ్యలో యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పూరీ రైల్వే స్టేషన్‌లో 24 గంటలూ అదనపు టిక్కెట్ కౌంటర్లు తెరవబడతాయి. అదేవిధంగా, ఇతర స్టేషన్లలో యాత్రికుల అదనపు రద్దీని నిర్వహించడానికి, భువనేశ్వర్, కటక్, ఖుర్దా రోడ్, బ్రహ్మపూర్, బలుగావ్, ఖలోకోట్, పరదీప్, భద్రక్ మరియు జాజ్‌పూర్ కియోంజర్ రోడ్‌లతో పాటు ఇతర ముఖ్యమైన ఇతర స్టేషన్‌లలో రద్దీ సమయాల్లో అదనపు బుకింగ్ కౌంటర్లు తెరవబడతాయి. దాని అధికార పరిధిలో స్టేషన్లు.

**విచారణ కౌంటర్లు మరియు సమాచార కేంద్రాలు:**

పూరి రైల్వేస్టేషన్‌లో ఇప్పటికే ఉన్న కౌంటర్లతో పాటు అదనపు విచారణ కౌంటర్లు తెరవబడతాయి. ఈ కౌంటర్లు వ్యూహాత్మకంగా సర్క్యులేటింగ్ ఏరియాలో మరియు ప్లాట్‌ఫారమ్ యొక్క తీవ్ర చివరలో తాత్కాలిక ప్రవేశ స్థానానికి సమీపంలో ఉంటాయి.

ప్రయాణీకులకు మార్గనిర్దేశం చేసేందుకు ప్లాట్‌ఫారమ్‌ల బఫర్ చివరల దగ్గర ప్యాసింజర్ హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయబడతాయి. ప్రయాణీకులు రైలు నడుస్తున్న సమాచారం, వైద్య సహాయం, భద్రతా సహాయం మొదలైన వాటి గురించి కూడా విచారించవచ్చు.

**టైమ్ టేబుల్ మరియు పబ్లిసిటీ.**

పూరి రైల్వే స్టేషన్ మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో వ్యూహాత్మకంగా కనిపించే ప్రదేశాలలో అనేక రైలు టైమ్‌టేబుల్ బోర్డులు ఉంచబడతాయి. రైలు సూచిక బోర్డులు, ప్లాట్‌ఫారమ్ బయలుదేరడంతో పాటు రైళ్ల షెడ్యూల్‌ను సూచిస్తూ పూరీ రైల్వే స్టేషన్‌లోని మేళా షెడ్ మరియు ఇతర ప్రదేశాలలో పనిచేస్తాయి. పూరీ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన PA సిస్టమ్ ద్వారా రథయాత్ర సమయంలో నడపబడే ప్రత్యేక రైళ్ల గురించి విస్తృత ప్రచారం చేయబడుతుంది. అంతేకాకుండా, రైల్వేలు చేసిన రథయాత్ర ఏర్పాట్లకు సంబంధించి ప్రయాణికులకు అవగాహన కల్పించేందుకు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల మధ్య కరపత్రాలను పంపిణీ చేస్తారు.

**మేళా షెడ్.**

రాష్ట్రంలోని మరియు వెలుపల ఉన్న వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పూరీ రైల్వే స్టేషన్‌కు రాత్రింబగళ్లు వస్తుంటారు. వారికి విశ్రాంతి మరియు మరుగుదొడ్డి/స్నాన సదుపాయం కల్పించేందుకు, భక్తులకు వసతి కల్పించేందుకు పూరీ రైల్వే స్టేషన్‌లో తాత్కాలిక మేళా షెడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. శాశ్వత మేళా షెడ్ మరియు తాత్కాలిక మేళా షెడ్ ఒకేసారి 15 వేల మంది భక్తులు/యాత్రికులకు వసతి కల్పిస్తుంది.

**క్యాటరింగ్ మరియు త్రాగునీరు:**

పూరి రైల్వే స్టేషన్‌లో ఫుడ్ ప్లాజాతో పాటు టీ, స్నాక్స్, వాటర్ బాటిళ్లు, జనతా భోజనం అమ్మేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పూరి రైల్వే స్టేషన్ యొక్క పిఎఫ్‌లలో అనేక తాగునీటి కుళాయిలు అందుబాటులో ఉన్నాయి. ప్రయాణీకులకు చల్లని త్రాగునీటిని అందించడానికి వాటర్ కూలర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రధాన మార్గం స్టేషన్లలో అదనపు ఫుడ్ స్టాల్స్ పనిచేస్తాయి.

**పారిశుధ్యం.**

మేళా షెడ్ మరియు సర్క్యులేటింగ్ ఏరియాతో సహా స్టేషన్ ఆవరణలో సరైన పరిశుభ్రత మరియు పారిశుధ్యాన్ని నిర్ధారించడానికి తగినంత పర్యవేక్షకులు మరియు సిబ్బందిని 24 గంటలూ నియమించబడతారు.

**వైద్య సహాయం**

మెడికల్ అసిస్టెన్స్ బూత్ 24 గంటలు పూరీ రైల్వేస్టేషన్‌లోని సర్క్యులేటింగ్ ఏరియాలో పని చేస్తుంది. ఇది తగినంత మంది వైద్యులు మరియు నర్సులు మరియు ఇతర పారా మెడికల్ సిబ్బందితో నిర్వహించబడుతుంది మరియు అంబులెన్స్ సేవలను కూడా కలిగి ఉంటుంది.

**ప్రకాశం.**

పూరీ రైల్వే స్టేషన్‌లో లైట్లు, ఫ్యాన్లు, ఎలక్ట్రిక్ పరికరాలు మరియు ఇతర ప్రయాణీకుల సౌకర్యాల సేవలు నిరంతరాయంగా ఉండేలా నిరంతర విద్యుత్ సరఫరాను నిర్ధారించడానికి రైల్వేలు తగిన ఏర్పాట్లు చేస్తున్నాయి.

**ఎల్‌సి గేట్ నిర్వహణ.**

ఎల్‌సి గేట్‌ల ద్వారా రహదారి ట్రాఫిక్ భారీగా ప్రవహించడాన్ని పరిగణనలోకి తీసుకుంటే, రైలు సేవలు మరియు రహదారి వాహనాలకు ఇబ్బంది లేని కదలికను నిర్ధారించడానికి జిపిఆర్ సిబ్బందితో సహా అదనపు సిబ్బందిని ఎల్.సి. గేట్ల వద్ద మోహరిస్తారు.

**యాత్ర సమయంలో అందించబడిన వినయపూర్వకమైన సేవలు.**

మునుపటి సంవత్సరాలలో వలె, రథయాత్ర సమయంలో రథాలు ఏవైనా విచ్ఛిన్నం కావడానికి మరియు రథాలను తిప్పడంలో సహాయం చేయడానికి శిక్షణ పొందిన వర్క్‌ఫోర్స్, జాక్స్ మొదలైన బ్రేక్‌డౌన్ అటెన్షన్ టూల్స్‌ను రైల్వే అందిస్తుంది.

**జాగ్రత్త మరియు రక్షణ.**

పూరీ రైల్వేస్టేషన్‌లో పెద్ద సంఖ్యలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్‌పిఎఫ్, స్నిఫర్ డాగ్‌లు మరియు జిఆర్‌పి యొక్క పెద్ద బృందాలు రౌండ్-ది-క్లాక్ మోహరింపు కోసం సమీకరించబడతాయి. స్టేషన్‌లో ఫైర్ టెండర్లతో పాటు ఫైర్ సర్వీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారు. వ్యూహాత్మక ప్రదేశాల్లో తగినన్ని అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచబడ్డాయి.

అసాంఘిక కార్యకలాపాలకు వ్యతిరేకంగా నిశితంగా పరిశీలించడానికి పూరీ రైల్వే స్టేషన్ మొత్తం పొడవు మరియు వెడల్పును కవర్ చేసేలా సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేస్తారు. అంతే కాకుండా క్రౌడ్ మేనేజ్‌మెంట్‌కు చర్యలు తీసుకున్నారు.

## భక్తులకు శ్వాస మీద ధ్యాస అవగాహన కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ ధ్యాన ఆశ్రమం శ్రీ గీజా పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ స్వర్ణమాల పత్రీజీ దివ్య ఆశీస్సులతో శుక్రవారం ఆలయ మండపములో జ్ఞానదాత నరేంద్ర ముదల్కర్ ఆధ్వర్యంలో శ్వాస మీద ధ్యాస కార్యక్రమంలో భక్తులకు శ్వాస మీద అవగాహన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహా లక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకట రమణ, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## 79వ వార్డు శానిటరీ సిబ్బందికి రైన్ కోట్లు పంపిణీ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79 వ వార్డు దేశపాత్రునిపాలెం పరిధి1,2 సచివాలయాల సానిటరీ సిబ్బందికి రైన్ కోట్లు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ క్రమశిక్షణతో అంకిత భావంతో పని చేయాలని, మీకు ఎటువంటి సమస్యలున్నా నా దృష్టికి తీసుకురావాలని, ఈ వర్షాకాలం అంతా ఈ రైన్ కోట్లను ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెండు సచివాలయాల శానిటరీ సెక్రటరీలు గంగు నాయుడు, కనకరాజు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## బీచ్ లో మహిళని కాపాడిన లైఫ్ గార్డులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం ఆర్కే బీచ్ మునిగిపోతున్న మహిళని జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించారని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

జీవీఎంసీ పరిధిలోని విశాఖ నగరానికి చెందిన సీతమ్మ అనే 54 సంవత్సరాలు గల మహిళ ఆర్కే బీచ్ వద్ద ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, నిత్యం నిఘాలో వుంటున్న జివిఎంసి లైఫ్ గార్డులు కెపిసి వాసు, ఆనంద్ ఆమెను రక్షించి తదుపరి కౌన్సిలింగు నిమిత్తం ఆమెను పోలీసులకు అప్పగించడమైనదన్నారు. ప్రాణం చాలా విలువైనదని, కుటుంబ కలహాల వలన ఎవరు ఎటువంటి ఆత్మహత్యలకు పాల్పడకూడదని, సమస్యలకు ఆత్మహత్య కారణం కాకూడదని ప్రజలకు కమిషనర్ తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్-డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు సూచనల మేరకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 9 మంది పట్టుబడ్డారు.

వీరిని అనకాపల్లి, 13వ ఎం.ఎం కోర్టులో గురువారం ఉదయం ప్రవేశపెట్టగా జడ్జి బి.వి.విజయలక్ష్మి వాహన దారులకు ఒక్కొక్కరికి రూ.10,000- చొప్పున మొత్తం .90,000 రూపాయలు జరిమానా విధించడం జరిగింది.

అనకాపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ ద్విచక్ర వాహనదారుల పై 31 కేసు నమోదు చేసి, 17,585 రూపాయలు అనకాపల్లి ట్రాఫిక్ పోలీసులు. జరిమానా విధించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ పైడపు నాయుడు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందని కౌన్సిలింగ్ చేశారు.

# అద్భుత దృశ్య కావ్యం శ్రీ కృష్ణ లీలలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కమనీయ అద్భుత దృశ్య కావ్యంగా శ్రీ కృష్ణ లీలలు నాటకం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు.

ప్రతి సన్నివేశం వెండితెరను తలపించిందని, పాత్రలన్నీ మురిపించి మైమరపించాయని వారు అన్నారు. భానోదయ నాట్య మండలి ( సురభి) హైదరాబాద్ సభ్యులు సురభి 140వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నం కళాభారతి ప్రాంగణంలో శ్రీ కృష్ణ లీలలు నాటకం ప్రదర్శించారు.

రంగసాయి నాటక సంఘం ఏర్పాటు చేసిన సురభి కుటుంబీకుల ఈ ప్రదర్శన సభా కార్యక్రమంలో రిటైర్డ్ లేబర్ కమిషనర్ డి ఆర్ కే రావు హైకోర్టు న్యాయవాది కేఆర్ రావు పెన్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు బడే ప్రభాకర్ బాలబాట మాసపత్రిక సంపాదకురాలు రమణమ్మ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నాటక రంగం పరిరక్షణలో బాదంగీర్ సాయి ప్రయత్నం నిత్య ఆదర్శనీయం అన్నారు. పౌరాణిక పద్య నాటకం కనుమరుగైపోకుండా చూసుకుందామని పిలుపు నిచ్చారు. శ్రీ భానోదయ నాట్యమండలి సురభి కుటుంబ సభ్యులు అద్వితీయ సాధన అకుంఠిత దీక్ష స్పష్టంగా నాటకం ప్రదర్శన లో ఆవిష్కారం అయ్యాయని అన్నారు. ఈ ప్రదర్శనలలో నాగనబోయిన నాగేశ్వర రావు సమర్థ సభా నిర్వహణ హర్షణీయం అన్నారు. సురభి కుటుంబ సభ్యులూ బాదంగీర్ సాయి అద్భుతమైన ప్రక్రియకు శ్రీకారం చుట్టారని వారన్నారు. సాయి విశాఖ నాటక రంగానికి పెద్ద దిక్కుగా ఉన్నారని అన్నారు. సురభి కుటుంబానికీ విశాఖ ప్రేక్షకుల అభిరుచికి నడుమ వారధిగా రంగసాయి నాటక సంఘం నిలిచిందన్నారు. సురభి బాబ్జి అందించిన నాటకం స్టేజ్ పై సినిమా చూసే అద్భుత సాంకేతిక పరిజ్ఞానం ప్రేక్షకుల పాలిట వరం అన్నారు. కళాభారతి యాజమాన్యం సౌజన్యంతో సురభి నాటక సంపద చూసే భాగ్యం కలిగిందని అన్నారు. రంగసాయి నాటక సంఘం ప్రతినిధులు వఠ్రే నాంచారయ్య, శివ జ్యోతి, రవి బ్రహ్మ, నవరస మూర్తి, ఆకేరి సురేష్, వియ్యపు రామకృష్ణ, పిల్లి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

**శ్రీ కృష్ణ లీలలు నాటకం కథాంశం**



దుష్ట రాజు కంసుడు అతని మిత్రులు ధర్మం పట్ల అకృత్యాలు చేయడం, మంచి వ్యక్తులను హింసించడం, శ్రీ మహావిష్ణువు భక్తులను నిలిపివేసినందున, ఇంద్ర పరివారం, సప్తర్షులు (ఏడుగురు ఋషులు) ఇతర దేవదూతలు తమను రక్షించమని శ్రీ మహావిష్ణువును అభ్యర్థిస్తున్నారు. దుర్మార్గుల నుండి విష్ణువు దేవకి - వసుదేవుల ఎనిమిదవ కుమారునిగా అవతరించడం ద్వారా దుష్ట రాక్షసుల నుండి వారిని రక్షించే హామీని వారికి ఇస్తాడు.

విష్ణువు యొక్క ప్రతిజ్ఞ గురించి తెలుసుకున్న కంసుడు, వసుదేవుడు దేవకి యొక్క సంకల్పంతో జన్మించిన శిశువులను చంపాలనుకుంటున్నాడు. ఆ విధంగా అతను జంటను బంధించి, అప్పుడే పుట్టిన ఏడుగురు శిశువులను చంపేస్తాడు. విష్ణువు యొక్క అద్భుతంతో, దేవకి తన ఎనిమిదవ బిడ్డకు జన్మనిచ్చినప్పుడు కాపలాదారులందరూ గాఢ నిద్రలోకి జారుకుంటారు.

వసుదేవుడు పిల్లవాడిని యమునా నదికి అవతలి వైపున ఉన్న రేపల్లె అనే గ్రామానికి తీసుకువస్తాడు. అతను నదిని దాటుతున్నప్పుడు, ఐదు తలల పాము వర్షం నుండి శిశువును (శ్రీకృష్ణుడు) రక్షించడానికి గొడుగులా పనిచేస్తుంది. వాసుదేవుడు విజయవంతంగా కృష్ణుని నంద యొక్క భార్య యశోద శిశువు స్థానంలో ఉంచి ఆ శిశువును చెరశాలకు తీసుకొని వస్తాడు.

కంసుడు శిశువు దేవకి యొక్క ఎనిమిదవ సంతానం అని భావించి, శిశువును చంపడానికి ప్రయత్నించాడు, కానీ శిశువు ఒక యోగ మాయగా మారడం కంసుడిని చంపడానికి వేరే చోట పెరుగుతున్న బిడ్డ గురించి హెచ్చరించడం జరుగుతుంది.

చిన్నతనంలో తన మరణాన్ని పురికొల్పుతున్నారనే వార్తతో నిరుత్సాహపడిన కంసుడు రాజ్యంలో ఉన్న శిశువులందరినీ చంపమని ఆజ్ఞాపించాడు. కృష్ణుడిని చంపడానికి చాలా మంది రాక్షసులను పంపుతాడు.

కృష్ణుడు (ప్రభువు) రేపల్లెలో చిన్నప్పుడు పెరుగుతాడు. అనేక అద్భుతాలతో, కృష్ణుడు తనను చంపడానికి వచ్చిన రాక్షసులందరినీ చంపాడు. అతను తన పనులతో గ్రామస్తులకు ఆనందాన్ని వివిధ అనుభవాలను అందిస్తాడు. రేపల్లె ప్రజలు ఆ పిల్లవాడి గొప్పతనాన్ని, అతని సమక్షంలో ఆనందాన్ని అనుభవిస్తున్నారు.

కృష్ణుడు పెరుగుతున్న కొద్దీ, కంసుడు కృష్ణుడిని అతని సోదరుడు బలరాముడిని ధనుర్యాగానికి (గొప్ప విల్లు వేడుక) ఆహ్వానిస్తాడు. వేడుకలో కృష్ణుడిని చంపాలని కోరుకుంటాడు. కానీ చివరకు కృష్ణుడు కంసుడిని చంపి, అతని తల్లిదండ్రులను ఇతర ఖైదీలను విడిపిస్తాడు.

**పాత్రలు పాత్రధారులు**

శ్రీ కృష్ణ లీలలు, విష్ణువు - నాగబాబు, లక్ష్మి - వీణ, దేవేంద్రుడు - మాధవ రావు, బ్రహ్మ - డేవిడ్ గారు, శంకరుడు - సన్నీ, భూదేవి - ప్రసూన, నారదుడు - సాయి సంతోషి, కంసుడు - జయరాం, వసుదేవుడు - మధుసూదన్ రావు, దేవకీ - శ్రీదేవి, బహులోదరుడు - పూర్ణేష్, సైనికులు - బన్నీ యోగేష్ పండు, పూతన - , మాయా పూతన - సాయి సంతోషి, విజ్జులేక - ప్రసూన, అమ్మలక్కలు - ఉషా వీణ రవళి హాసిని సులోచన జ్యోతి, యశోద - హరిణి,

మడుగు కన్యలు - లతా మంగేస్కర్ రవళి,

చందుడు - మాధవ రావు, చందుడు భార్యలు - ఉషా ప్రసూన, చందుడు తల్లి - పుష్పాలత గారు, 1 వ కృష్ణుడు - తనిష్క , 2 వ కృష్ణుడు - తనూజ భాను, 3 వ కృష్ణుడు - భానుజ, అక్రూరుడు - ప్రసాద్, మొద్దు - వినోద్, బాలకులు - సన్నీ బన్నీ యోగేష్ చిన్నూ పండు లు నటించారు.

# కార్మిక హక్కుల రక్షణ కోసం ఉధృత పోరాటాలు నిర్వహిస్తాం : సిఐటియు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కార్మిక హక్కుల పరిరక్షణ కోసం అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ఉదృతమైన పోరాటాలను నిర్వహిస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా విశాఖపట్నం డాబా గార్డెన్స్ లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని డిప్యూటీ పోలీస్ కమిషనర్ లా అండ్ ఆర్డర్ విశాఖపట్నం 1, బి. లక్ష్మీనారాయణ, ఈస్ట్ ఏసిపి జయరాం ప్రసాద్ గారు, లైన్స్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ దుర్గాప్రసాద్ గారు ప్రారంభించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి డీసీపీ లక్ష్మీనారాయణ గారు మరియు దుర్గాప్రసాద్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్ వి కుమార్, కోశాధికారి ఎస్. జ్యోతీశ్వరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిసిపి లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ సిఐటియు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయటం అభినందించ దగ్గ విషయం అన్నారు. నిత్యం రోడ్డుమీద యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, యాక్సిడెంట్లో అనేకమందిప్రమాదాలకు గురైన వారికి రక్తం అవసరమవుతుందని, సరైన సమయంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని, ఇటువంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా వారి ప్రాణాలను, తద్వారా వారి కుటుంబాలను కాపాడుకో వచ్చని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి



చేశారు. ఏసిపి జయ రాంప్రసాద్ మాట్లాడుతూ అల్లూరి పేరుతో ఇటువంటి రక్త దానాలు చేయడం ఆనందదాయకంగా ఉందన్నారు. తాను కూడా ఈ వారం లోనే రక్తదానం చేశానని లేకపోతే తను కూడా ఇచ్చేవాడినని పేర్కొన్నారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ కార్మికుల యొక్క సమస్యల పరిష్కారం కోసం, జీతభత్యాలు, ఉద్యోగ భద్రత వంటి సమస్యలతో పాటు, సేవా కార్యక్రమాలను కూడా సిఐటియు నిర్వహిస్తుందన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక హక్కుల మీద దాడి వేగాన్ని పెంచిందన్నారు. అందులో బాగంగానే లేబర్ కోడ్స్ అమలు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. స్టీల్ ప్లాంట్ మరియు ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు పూనుకుంటుందని పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీన కార్మికుల డిమాండ్స్ పరిష్కారం చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా సిఐటియు కోరికల దినోత్సవాన్ని జరుపుతుందన్నారు లేబర్ కోర్సు రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు అమలు చేయాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, సొంత గనులు కేటాయించాలని, ఆశ అంగన్వాడి మిడ్ డే మీల్స్ తదితర స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలని, అసంఘటిత కార్మికులైన ముఠా, తోపుడుబల్లు, ఆటో, భవన నిర్మాణ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ ,ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని తదితర డిమాండ్లతో ఈ కోర్కెల దినోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోకార్మికులు పెద్ద ఎత్తున పాల్గోనాలని కోరారు. ఈ ఈ సందర్భంగా డిసిపి మరియు ఏసీపి ,లైన్స్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ దుర్గాప్రసాద్ గారికి సిఐటియు ముద్రించిన "విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు" అనే పుస్తకాన్ని అందజేయడం జరిగింది.ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు సిఐటియు ఆంధ్ర రాష్ట్ర ప్రథమ అధ్యక్షులు పరసా సత్యనారాయణ గారి జనాపకాలతో కూడిన పుస్తకాన్ని బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు కేఎం కుమార్ మంగళం, పి.మణి, జి.అప్పలరాజు, లక్షణమూర్తి, బి వెంకటరావు, వి నరేంద్ర కుమార్, డి అప్పలరాజు, ఓ అప్పారావు, యు రాజు, టీ నూకరాజు,చంద్ర మౌళి, కృష్ణారావు, సుబ్బారావు,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ బ్లడ్ డొనేషన్ లో క్యాబ్, మున్సిపల్, ఆటో, బిల్డింగ్ తదితర అసంఘటితరంగ కార్మికులు సుమారు 45 మంది రక్తదానం చేసారు.

## శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారిని అనకాపల్లి జిల్లా కలెక్టర్ గా నియమితులైన కే విజయకృష్ణన్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆమెకు ముందుగా ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో పూర్ణకంభంతో స్వాగతం పలికి, ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని ఈవో బండారు ప్రసాద్, ఆర్డీవో చిన్నికృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ పీలా నాగశ్రీను, బి ఎస్ ఎం కె జోగి నాయుడు, ఆళ్ళ రామచంద్రరావు, తాడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్షేత్రంలో ధాన్యలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధాన్య లక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకాలు గావించారు. శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ ధాన్యలక్ష్మి అమ్మవారికి పంచామృతభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి రోటరీ క్లబ్ నూతన పాలక వర్గం 31 మంది తో ప్రమాణస్వీకారం మహెూత్సవం తాటికొండ నూకయ్య శెట్టి మెమోరియల్ రోటరీ హాల్ నందు శుక్రవారం జరిగింది. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గా 2024-25 సంవత్సరానకు సరిపల్లి రాజేష్ కుమార్ సెక్రెటరీగా దేవత అనిల్ ట్రెజరర్ గా గ్రంధి సత్యేంద్ర బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ గరుడ బుచ్చిరాజు ప్రిన్సిపాల్ ఆంధ్ర మెడికల్ కాలేజ్ వైజాగ్ వారు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం కోరుకొండ బుచ్చిరాజు డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఇండక్షన్ ఆఫీసర్గా నిర్వహించారు. బిల్లపాటి చిదంబరం గారు ఇన్సులేషన్ ఆఫీసర్ గా ఈ కార్యక్రమానికి నిర్వహించిరి . అసిస్టెంట్ గవర్నర్ గా కాండ్రేగుల మురళీ కృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ ను చార్టెడ్ అకౌంట్ ను దుస్సులవాలతో సత్కరించడం జరిగినది మరియు 10 మంది న్యూ మెంబెర్స్ రోటరీ క్లబ్ సభ్యులు గా చేరారు. ఈ ఇన్సులేషన్ కార్యక్రమంలో వికలాంగులు నలుగురికి వీల్ చైర్స్ అందజేశారు, ఆడవారికి ఉపాధి నిమిత్తం ఎస్ గంగాభవాని అనకాపల్లి వారికి కుట్టుమిషన్ కడిమిసెట్టి సతీష్ సహకారంతో ఇచ్చారు. కోరుకొండ అరుణ బాక్సింగ్ లో నేషనల్ లెవెల్ ఛాంపియన్షిప్ వారికి పారితోషకం ఇచ్చి సత్కరించడం జరిగింది, ఏపీ ఈసెట్ ఎగ్జామ్ లో బిసెట్టి దివాకర్ స్టేట్ సెవెంత్ ర్యాంకు వచ్చినందున వారికి రోటరీ క్లబ్ వారు పారితోషికం ఇచ్చి సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంనకు రోటరీ క్లబ్ సభ్యులు లైన్స్ క్లబ్ సభ్యులు భారత్ వికాస్ పరిషత్ సభ్యులు వాసవి క్లబ్ సభ్యులు ఇన్నర్ వీల్ క్లబ్ మహిళా సభ్యులు, గ్రీన్ క్లబ్ సభ్యులు హాజరయ్యారు.

## పెద్ద అంబర్‌పేట సమీపంలో పోలీసుల కాల్పులు

**హైదరాబాద్:** దోపిడీలకు పాల్పడుతున్న పార్థి గ్యాంగ్‌ను తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో గాల్లోకి కాల్పులు జరిపారు. హైదరాబాద్ శివారు పెద్ద అంబర్‌పేట సమీపంలో ఔటర్ రింగురోడ్డు వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే.. ఇటీవల జాతీయ రహదారిపై పార్కింగ్ వాహనాలే లక్ష్యంగా వరుస చోరీలు జరుగుతున్నాయి. దీంతో నల్గొండ పోలీసులు అప్రమత్తమై నిఘా పెట్టారు. ఆ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం తెల్లవారు జామున పెట్రోలింగ్ పోలీసులు దొంగల ముఠాను గుర్తించి వెంబడించారు. ఈ క్రమంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చాక ఇక్కడి పోలీసులను అప్రమత్తం చేశారు.

దొంగలను పట్టుకునేందుకు రాచకొండ, నల్గొండ పోలీసులు సంయుక్తంగా యత్నించారు. పెద్దఅంబర్‌పేట సమీపంలోని ఓఆర్ఆర్ వద్దకు వచ్చేసరికి వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు కత్తులతో ఎదురుదాడి చేయడంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

### ముగ్గురు శిశువులకు జన్మనిచ్చిన తల్లి మృతి

**పెనుకొండ పట్టణం:** తొలి కాన్పులోనే (ఇద్దరు మగ, ఓ ఆడ) ముగ్గురు శిశువులకు జన్మనిచ్చి తల్లి అస్వస్థతకు గురై మృత్యువాత పడిన ఘటన పెనుకొండ మండలం మోటువారిపల్లిలో జరిగింది. భర్త తెలిపిన వివరాల మేరకు.. మోటువారిపల్లికి చెందిన గిరిరాజుకు 2020, సెప్టెంబరు 18న కురుబవాండ్లపల్లికి చెందిన వెన్నెల(24)తో వివాహం జరిపించారు. ఆమె గత నెల 29న అనంతపురం ప్రభుత్వ వైద్యశాలలో ముగ్గురు శిశువులకు జన్మనిచ్చి అస్వస్థతకు గురైంది. అక్కడే చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మృతి చెందింది. ముగ్గురు శిశువులు ఆరోగ్యంగా ఉన్నారు. గురువారం మృతదేహాన్ని స్వగ్రామం తీసుకొచ్చారు. బాలింత మృతిచెందడంతో ఆకుటుంబంలో విషాద ఛాయలు అలుముకొన్నాయి. విషయం తెలుసుకొన్న మంత్రి సవిత గ్రామానికి వెళ్లి బాలింత మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మంత్రి వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పూరి క్షేత్రం ప్రత్యేకతలు



జీవితంలో ఒక్కసారైనా దర్శించవలసిన క్షేత్రాల్లో పూరి ఒకటిగా కనిపిస్తుంది. ఆషాఢ మాసంలో ఇక్కడ జరిగే ఉత్సవాన్ని దర్శించడానికి ప్రపంచంలోని నలుమూలల నుంచి భక్తులు వస్తారు. అలాంటి పూరి క్షేత్రం అనేక విశేషాలకు .. ప్రత్యేకతలకు నిలయంగా కనిపిస్తుంది.

శ్రీకృష్ణుడు .. బలరాముడు .. వారి చెల్లెలు సుభద్ర .. ఈ ముగ్గురూ వివాహితులు అయినప్పటికీ, ఈ క్షేత్రంలో దంపతులుగా మాత్రం కనిపించరు. సాధారణంగా ఆయా క్షేత్రాల్లో గర్భాలయంలోని మూర్తులను ఒకే రథంలో ఉంచి ఊరేగింపు నిర్వహిస్తుంటారు. కానీ అందుకు భిన్నంగా శ్రీకృష్ణుడిని .. బలరాముడిని .. సుభద్రను వేరు వేరు రథాలలో ఊరేగిస్తారు. ఇక ఏ క్షేత్రంలోనైనా రథోత్సవం పూర్తయిన తరువాత ఆ సాయంత్రమే రథం తిరిగి ఆలయానికి చేరుకుంటుంది. కానీ



పూరిలో అలా కాదు .. రథం బయల్దేరిన తొమ్మిది రోజుల తరువాత తిరిగి ఆలయానికి చేరుకుంటుంది. చాలా క్షేత్రాల్లో ఒకసారి రథం తయారు చేస్తే, కొన్నేళ్ల పాటు అదే రథాన్ని వాడతారు. కానీ పూరిలో ఒకసారికి మాత్రమే వాడటం విశేషం.

## క్షమించండి.. ఓటమికి బాధ్యత వహిస్తున్నా: రిషి సునాక్

**లండన్:** బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ ఓటమి పాలైంది. దీంతో ఆ పార్టీ నేత, భారత సంతతికి చెందిన ప్రధాని రిషి సునాక్ ఓటమిని అంగీకరించారు. ఈ పరాజయానికి బాధ్యత వహిస్తున్నట్లు చెప్పారు.

"ఈ సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీని విజయం వరించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నేత కీర్ స్టార్మర్‌కు అభినందనలు తెలియ జేస్తున్నాను. అధికారం శాంతియుతంగా చేతులు మారుతుంది. అది మన దేశ భవిష్యత్తు, స్థిరత్వంపై అందరికీ విశ్వాసం కలిగిస్తుంది" అని సునాక్ తెలిపారు. ఫలితాల అనంతరం తన సొంత నియోజకవర్గం రిచ్‌మండ్ అండ్ నార్తర్న్ అలర్టన్‌లోని పార్టీ మద్దతుదారుల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారిని క్షమించ మని కోరుతూ.. ఓటమికి బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించారు. కాగా, సునాక్ మరో దఫా ఎంపీగా విజయం సాధించారు.

ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ వ్యాప్తంగా 650 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. అధికారం కోసం 326 సీట్లలో ౼

గెలుపొందాల్సి ఉంటుంది. ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం.. లేబర్ పార్టీ మెజార్టీ మార్కును దాటేసింది. భారీ విజయం దిశగా దూసుకెళ్తున్న ఆ పార్టీ.. 400 మార్కు దిశగా పయనిస్తోంది. కన్జర్వేటివ్ పార్టీ 80 స్థానాలు దాటింది.

గత 14 ఏళ్లుగా బ్రిటన్‌లో కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉంది. రెండేళ్లక్రితం ప్రధానిగా రిషి సునాక్ ఎన్నికై.. ఈ పదవి చేపట్టిన తొలి భారత సంతతి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. అయితే, ఇటీవల కాలంలో ఆయన పాపులారిటీ తగ్గుతూ వచ్చింది. వలసల కట్టడి, ఇతర అంశాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలపై సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వచ్చాయి. ఇటీవల ఎన్నికల ప్రచారం సమయంలోనూ సునాక్ పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. ప్రజాభిప్రాయ



సేకరణల్లో సునాక్, ఆయన కన్జర్వేటివ్ పార్టీ రేటింగ్‌లు పడిపోతూ వచ్చాయి.

ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘన విజయంతో ఆ పార్టీ నేత కీర్ స్టార్మర్ ప్రసంగించారు. బ్రిటన్ తదుపరి ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్న ఆయన తన మద్దతుదారులతో మాట్లా డుతూ 14 ఏళ్ల తర్వాత ఈ దేశ భవి ష్యత్తు మళ్లీ కన్పిస్తోందని వ్యాఖ్యానించారు. "మీ అందరికి కృతజ్ఞతలు. మన దేశాన్ని మీరు మార్చారు. ప్రజల తీర్పు మనపై పెద్ద బాధ్యతను ఉంచింది. కొత్త అధ్యాయాన్ని ప్రారంభిద్దాం. దేశ పునరుద్ధరణ దిశగా పని మొదలు పెడదాం" అని పిలుపునిచ్చారు.

## గోల్డ్ వాసు వితరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఇటీవల పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన డాన్స్ ఈవెంట్ ఆర్గనైజర్ ఫరీద్ యాక్సిడెంట్ కు గురై కొన్ని నెలలుగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ, పిల్లలు చదువుకు కూడా ఇబ్బందులు పడుతున్నట్టు తెలిసి మళ్ళ రాం బుజ్జి ద్వారా ప్రముఖ సంఘ సేవకులు గోల్డ్ వాసు ముందుకు వచ్చి వారి కుటుంబాన్ని కావలసిన మూడు నెలలకు సరిపడే సరుకులు, బియ్యం బస్తాలు, పిల్లలు పుస్తకాలకు 5000 రూపాయల నగదుతెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర చేతుల మీదుగా ఫరీద్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునే గుణం ఉన్న మంచి మనిషి గోల్డ్ వాసు అని అభినందించారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ వాసు, పొలమర శెట్టి చందు, తదితరులు పాల్గొన్నారు.

### దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీమతి పద్మజ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం విశాఖ సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాసగారి సతీమణి పద్మజ విశాఖ దక్షిణ నియోజకవర్గంలో గల దుర్గాలమ్మ అమ్మవారిని మరియు ఎర్నిమాంబ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమములో బుద్దాల అనురాధ , పిల్లి వెంకటరమణ దంపతులు, బొగ్గు శ్యామ్, మరియు వివిధ వార్డుల కుటమి నాయకులు, వంశీకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

# బాల్యం... యవ్వనం... మళ్లీ యవ్వనం

సంపాదనలో పడిపోయి.. యవ్వనాన్ని ఖర్చు చేసుకుంటాడు. మళ్లీ ఆ సంపదనే ఖర్చుపెట్టి యవ్వనాన్ని కొనాలనుకుంటాడు. ఎంత విచిత్రం, మనిషి స్వభావం! అందులోనూ వృద్ధాప్యం అతని కళ్లకు మరింత భయంకరంగా కనిపిస్తుంది. ఒక్కసారి ముదిమి ముప్పేట దాడిచేస్తే.. ఎన్ని సంపదలున్నా అనుభవించ లేడు. ఎన్ని సౌఖ్యాలు కన్నుగీటుతున్నా ఆస్వాదించలేడు. ఒంటి బిగువు సడలుతుంది. బుర్ర పదును తగ్గుతుంది. బతుకు బరువుగా సాగుతుంది. ఎప్పుడొస్తుందో తెలియని బస్సు కోసం ఎదురుచూసే ప్రయాణికుడిలా.. మృత్యువు పిలుపు కోసం కాచుకుని కూర్చోవడం.. చావును మించిన విషాదమే. వృద్ధాప్య ప్రభావాన్ని జయించాలంటే, తదుపరి మలుపు అయిన చావు మూలాలూ తెలుసుకోవాలి.ఆ రెండూ ఒకదానితో ఒకటి ముడిపడిన విషయాలు. నిజానికి, మృత్యువు అనేది అత్యంత గుహ్యమైన అంశం. ఎన్ని చిక్కులు విప్పినా, ఇంకో ముడి సిద్ధంగా ఉంటుంది. అందుకేనేమో, శాస్త్రవేత్తలు మరణానికి కచ్చితమైన నిర్వచనమూ ఇవ్వలేక పోతున్నారు. వాడుక భాషలో మరణమంటే నిర్జీవ స్థితి. కానీ, ఊపిరి ఆగిన తర్వాత కూడా.. కొన్ని గంటలపాటు శరీరంలోని కోట్లకొద్దీ కణాలు చైతన్య స్థితిలో ఉంటాయి. కీలక భాగాలు ఇతరులకు అమర్చడానికి అనువుగా ఉంటాయి. అలాంటప్పుడు, ఆ శరీరం నిర్జీవ మని ఎలా చెప్పగలం? అలా అని సజీవమనీ అనలేం. కారణం, మునుపట్లా వివిధ వ్యవస్థల మధ్య సమన్వయం ఉండదు. అటు సజీవమూ, ఇటు నిర్జీవమూ కాని ఆ వింత పరిస్థితికి కారణాన్ని కనిపెట్టే ప్రయత్నాలూ జరుగుతున్నాయి. ఆ రహస్యం వీడిపోతే.. వృద్ధాప్యానికి సంబంధించిన నిగూఢమైన కోడ్ బట్టబయలు అవుతుంది. దాదాపు ఏడొందల స్టార్టప్స్ ఆ పనిమీదే ఉన్నాయి. ఎలన్ మస్క్, లారీ పేజ్, జెఫ్ బెజోస్, మార్క్ జుకెర్‌బర్గ్.. తదితర టెక్ కుబేరులు యాంటీ ఏజింగ్ పరిశోధనల మీద వేలకోట్లు గుమ్మరిస్తున్నారు.

**ఇప్పటి కల కాదు..**

ఇంత సాంకేతికత లేని రోజుల్లోనూ.. భవిష్యత్తులో ఎవరో ఒకరు చావును ఓడించకపోతారా, మళ్లీ బతికించక పోతారా అనే నమ్మకంతో.. తమ దేహాల్ని భద్రంగా లిక్విడ్ నైట్రోజన్ బాక్స్‌లో దాచుకున్నవారు ఎంతో మంది. ఆ బాపతు వ్యక్తుల కోసం 1976లోనే రాబర్ట్ ఎటింగర్ అనే పెద్ద మనిషి అమెరికాలోని డెట్రాయిట్ కేంద్రంగా క్రయోనిక్స్ ఇన్‌స్టిట్యూట్‌ను స్థాపించాడు. ఆ ఆవరణలో ఇప్పటికీ అనేక పార్థివ దేహాలు శాస్త్రవేత్తల తీపి కబురు కోసం ఎదురు చూస్తున్నాయి. ఆ జాబితాలో చివరి కస్టమర్ కూడా రాబర్టే. జీవితమంటేనే.. జ్ఞాపకాలూ, ఆలోచనలూ, అనుభవాల సమాహారం. ఇవన్నీ మెదడులోనే నిక్షిప్తమై ఉన్నప్పుడు, మిగతా శరీరంతో ఏం పని? మెదడును మాత్రం భద్రపరిస్తే సరిపోతుందని కొందరి వాదన. భవిష్యత్తులో ఏదైనా కొత్త టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక.. పాత మెదడులోని డేటాను ఏదో ఓ శరీరానికి అనుసంధానించ వచ్చని బలంగా నమ్ముతున్నారు. ఇలాంటి ఆలోచనల్ని తీవ్రంగా ఖండించేవారూ ఉన్నారు. ఎందుకంటే, మెదడు పరాధీనమైన వ్యవస్థ. శరీరంలో విడుదలయ్యే వివిధ హార్మోన్లు దాని పనితీరును ప్రభావితం చేస్తాయి. మెదడు నుంచి శరీరాన్ని వేరు చేస్తే..

ఆ హార్మోన్ల ఊట ఆగిపోతుంది. మెదడు మొత్తంగా మొరాయిస్తుంది. అయినా సరే, పేపాల్ వ్యవస్థాపకుడు పీటర్ థీల్ లాంటివారు తమ మెదడును భద్రపరిచే బాధ్యతను రకరకాల కంపెనీలకు అప్పగిస్తున్నారు. చాట్ జీపీటీని ఆవిష్కరించిన ఓపెన్ ఏఐ సంస్థ వ్యవస్థాపకుడు ఆల్ట్‌మాన్ కూడా మెదడు-కంప్యూటర్ కనెక్టివిటీపై పెద్ద ఆశలే పెట్టుకున్నాడు. మెదడును డిజిటలైజ్ చేయడం సాధ్యమేననీ, అదీ తన జీవితకాలంలోనే జరిగితీరుతుందనీ అతను వాదిస్తున్నాడు. 'నా మెదడును క్లౌడ్‌లో అప్‌లోడ్ చేసేవరకూ నేను మరణించే ప్రసక్తే లేదు' అని మహానమ్మకంగా ప్రకటించాడు కూడా. మొత్తానికి అమరత్వాన్ని ఆశిస్తున్నవారిలో రెండు రకాలవారు ఉన్నారు. ఒక వర్గమేమో ఆరునూరైనా సరే, సశరీరంగా బతకాలనుకుంటోంది. మరో వర్గం మాత్రం తమ మెదడూ, మెదడులోని ఆలోచనలూ, జ్ఞాపకాలూ సజీవంగా ఉంటే చాలని సర్దుకుపోతోంది. కానీ, సమీప భవిష్యత్తులో ఈ రెండు కలలూ నెరవేరే సూచనలు కనిపించడం లేదు. ఇక మూడో దారి.. సాధ్యమైనంత కాలం వృద్ధాప్యాన్ని వాయిదావేయడం. బతికినన్నాళ్లూ పరిపూర్ణ ఆరోగ్యంతో బతికేయడం. ఈ దిశగా మాత్రం వేగంగా అడుగులు పడుతున్నాయి.

**'సూపర్' శతాధికులు**

మనిషి ఆయువుకు సంబంధించినంత వరకూ వంద ఓ అందమైన స్కోరు. ఆధునిక నాగరికత ఇంతగా నాటుకుపోని రోజుల్లో పరిపూర్ణ ఆయుర్దాయమంటే.. నూట ఇరవై ఏళ్ల నిండు జీవితమనీ చెబుతారు. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం.. ఈ భూమి మీద సుదీర్ఘ కాలం జీవించిన వ్యక్తి వయసు.. నూట ఇరవై రెండు. ఆ గణాంకాలన్నీ పరిగణనలోకి తీసుకునే శాస్త్రవేత్తలు శతాధికుల్ని మూడురకాలుగా వర్గీకరించారు.

ఒకటి..సాధారణ శతాధికులు.

వందేళ్ల మైలురాయిని చేరుకునేవారు.

రెండు.. సెమీ శతాధికులు.

నూట అయిదేళ్ల వరకూ బతికేవారు.

మూడు.. సూపర్ శతాధికులు.

నూట ఇరవై ఏళ్లు జీవించేవారు.

సాధారణ శతాధికుల వృద్ధాప్యం

ఏమంత సాఫీగా సాగిపోదు. ఎనభై, తొంభై ం అయినా, ఆ అవరోధాల్ని తట్టుకుని, భారం భారంగా సెంచరీ కొడతారు. దీర్ఘకాలిక రోగాలతోనే ప్రాణాలు విడుస్తారు.సెమీ శతాధికులు సైతం ఇందుకు మినహాయింపు కాదు. వీరిది మంచి స్కోరే కానీ, చురుకైన జీవితం ఉండదు. పడక మీదే పావుశాతం జీవితం గడిచిపోతుంది. సూపర్ శతాధికుల కథ వేరు. ఉన్నంతకాలం గుండ్రాయిలా ఉంటారు. బతికినంత కాలం ఆరోగ్యంగా బతుకుతారు. హఠాత్తుగా శరీర వ్యవస్థ మొరాయిస్తుంది. అంతే, అకస్మాత్తుగా మరణిస్తారు. ఏ ముషాయిరాకో వెళ్లినట్టు.. శుభ్రంగా గెడ్డం చేసుకుని, ఇస్త్రీ బట్టలేసుకుని, అత్తరు చల్లుకుని, కాళ్లకు కొత్తచెప్పులు తొడుక్కుని మరీ.. తెలియని లోకాలకు బయల్దేరతారు. ఆ 'శతాధిక జీవితమూ, అనాయాస మరణమూ కొందరికే ఎలా సాధ్యం అవుతుంది?' అనే ప్రశ్నకు జవాబు తెలిస్తే.. వృద్ధాప్య రహస్యం తెలిసిపోయినట్టే. ఇప్పటికే శాస్త్రవేత్తలు 'సూపర్' తాతయ్యలూ, జేజమ్మల జీవితాల్ని అధ్యయనం చేస్తున్నారు. వాళ్ల జన్యు చరిత్రను విశ్లేషిస్తున్నారు. మనిషి ఆయుర్దాయానికి ఏ ఒక్క జన్యువో కారణం కాకపోవచ్చు. కొన్ని జన్యువుల సముదాయమూ ప్రభావితం చేయవచ్చు. శరీరం అంటేనే.. కణాలూ కణజాలాల సమూహం. మనిషికి వృద్ధాప్యం వచ్చిందంటే కణాలకూ వచ్చినట్టే. అంటే, కణాలను యవ్వనంగా ఉంచుకున్నంత కాలం ముదిమి మనిషికి చేరువ కాలేదు. ఇది కణకేంద్ర సిద్ధాంతం. పాశ్చాత్య పరిశోధకులు ఆయువును డీఎన్ఏతోనూ ముడిపెడుతున్నారు. కొన్ని శరీరాలకు తమ డీఎన్ఏకు మరమ్మతులు చేసుకునే శక్తి ఉంటుంది. దీంతో క్యాన్సర్‌లాంటి రోగాలు దాడి చేసినా.. వ్యాధి ప్రభావాలు తొలిదశలోనే మటు మాయం అవుతాయి. ఆ ప్రత్యేకతను డీఎన్ఏ ఎడిటింగ్ ద్వారా ఇతరులకూ అందించగలిగితే.. ఎవరికివారు శతాధికులు అయిపోవచ్చు. మనిషి డీఎన్ఏలో టెలోమీర్స్ అనే ఏజ్ మార్కర్స్ ఉంటాయి. వీటికి వృద్ధాప్యంతో ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. ఆ మధ్య అంతరిక్ష యాత్రకు వెళ్లొచ్చిన వ్యోమగాములకు వైద్య పరీక్షలు జరిపినప్పుడు.. కొందరి వయసు అమాంతంగా తగ్గిపోయిన దాఖలాలు కనిపించాయి. అంతరిక్ష యాత్రలో ఉన్నప్పుడు టెలోమీర్స్ పరిమాణం కొంతమేర పెరగడమే దీనికి కారణం. వయసు పైబడేకొద్దీ సహజంగానే వాటి పనితనం తగ్గుతుంది. అప్పుడే మనిషిలో వృద్ధాప్య లక్షణాలు బయటపడతాయి. అందుకే, టెలోమీర్స్ పలచబడిపోకుండా ఉండటానికి కొత్త ఉపాయాలు ఆలోచిస్తున్నాయి యాంటీ ఏజింగ్ కంపెనీలు. మనిషి ఒత్తిడికి గురైనప్పుడు టెలోమీర్స్ కుంచించుకు పోతాయని కూడా కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. అంటే, ఒత్తిడిని అధిగమించ గలిగితే వృద్ధాప్యాన్నీ కొంతమేర నిలువరించవచ్చు.

**'యవ్వన' ఇన్‌ఫ్లుయెన్సర్లు**

ఇప్పటికే వృద్ధాప్యంపై పోరు ఊపందుకుంది. అనేక పుస్తకాలు వచ్చాయి. పరిశోధనలకైతే లెక్కేలేదు. ముసలితనాన్ని నిలువరించే ప్రయత్నంలో శాస్త్రవేత్తలు శరీరంలోని 78 కీలక భాగాలపై దృష్టి సారించారు. వీటికి కనుక పునరుత్తేజాన్ని ప్రసాదించగలిగితే.. ముదిమిని ఓ



మూలన కూర్చోబెట్టొచ్చు. ఈ సూత్రం ఆధారంగానే సిలికాన్‌వ్యాలీ కుబేరుడు బ్రైన్ జాన్సన్.. వార్ధక్యంపై తిరుగుబాటు జెండా ఎగరేశాడు. ఆయన చుట్టూ ప్రతినిత్యం ముప్పైమంది వైద్యులు ఉంటారు. బ్రైన్ శరీర వ్యవస్థలోని 78 భాగాలు ఎలా పనిచేస్తున్నాయనేది ప్రతిక్షణం గమనిస్తూ ఉంటారు. ప్రస్తుతం, అతని వయసు నలభై ఆరు. జీవశాస్త్ర పరంగా పద్దెనిమిదేళ్లకు చేరుకోవాలన్నది లక్ష్యం. ఆ ప్రయత్నంలో టీనేజ్‌లో ఉన్న తన కన్నకొడుకు ప్లాస్మాను తరచూ ఎక్కించుకుంటాడు. రోజూ ఓ చుక్క పాము విషాన్నీ తీసుకుంటాడని అంటారు. 'ప్రాజెక్ట్ బ్లూ ప్రింట్' బ్రైన్ నిత్య యవ్వన ప్రణాళిక. చర్మ ఆరోగ్యానికి ఒకటి, కణాల పునరుజ్జీవానికి ఒకటి, కంటి చూపుకు ఒకటి, పంటి బలానికొకటి.. ఇలా రోజుకు వంద మాత్రలు మింగుతాడు. కచ్చితమైన భోజన సూత్రాన్ని పాటిస్తాడు. ముసలితనాన్ని ఓడించడంలో కొంతమేర విజయం సాధించాననీ.. తన అవయవాల వయసును మొత్తానికి ఓ ఆరేళ్లు తగ్గించుకోగలిగాననీ ఈ మధ్యే ప్రకటించాడు. 'ఈ రోజు ఆరేళ్లు.. ఇంకో ఏడాదికి అరవై ఏళ్లు. ఏదో ఒకనాటికి మొత్తంగా మరణాన్నే జయిస్తాను' అని మహానమ్మకంగా చెబుతాడు. ఆ గొంతులో కొందరికి అతిశయం గోచరిస్తుంది. కొందరికి ఆత్మవిశ్వాసం కనిపిస్తుంది. ఏదేమైనా నమ్మకమే మనిషిని నడిపిస్తుంది.. కొన్నిసార్లు బతికిస్తుంది కూడా! ఇందులో మార్కెట్ కోణమూ ఉంది. తన ప్రయోగాల ఆధారంగా.. యాంటీ ఏజింగ్ చికిత్సల్ని రూపొందించి.. నిత్య యవ్వన వ్యాపారంపై ఏకఛత్రాధిపత్యం సాధించాలన్నది ఆలోచన. పీటర్ ఆటియా అనే క్యాన్సర్ సర్జన్ కూడా శతమాన వైద్యుడి అవతారం ఎత్తాడు. ఇప్పటికే, ఓ వందమంది విశ్వకుబేరులు ఆయన సలహాలూ సూచనలూ తీసుకుంటున్నారు. కాకపోతే, పీటర్ కణవిభజనను మందగింపజేసే రాపామైసిన్ అనే వివాదాస్పద ఔషధాన్ని సిఫార్సు చేస్తాడనే విమర్శ ఉంది. 'మీ వయసును ఓ ఇరవై ఏళ్లు తగ్గించే బాధ్యత నాదీ' అంటూ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాడు మరో యవ్వన ప్రేమికుడు.. డేవిడ్ సిన్‌క్లెయిర్. హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో జెనెటిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డేవిడ్ పల్లీలు, రెడ్ వైన్, బెర్రీ పండ్ల మిశ్రమంతో తనకోసమే ఓ టానిక్ రూపొందించుకున్నాడు. దాన్ని రోజూ మూడు పూటలా పుచ్చుకుంటాడు. దాంతోపాటూ రెండు భోజనాల మధ్య కనీసం పద్నాలుగు గంటల విరామం పాటించడం, చక్కెరను దూరం పెట్టడం, మాంసాహారాన్ని ముట్టుకోకపోవడం.. తన విజయ రహస్యాలని చెబుతాడు.

**బయో హ్యాకింగ్..**

ఖరీదైన ఔషధాలతో సంబంధం లేకుండా.. జీవనశైలిలో కొద్దిపాటి సర్దుబాట్లతో వృద్ధాప్యాన్ని ఓడించడం సాధ్యమేనని నమ్మేవారంతా బయో హ్యాకింగ్‌కు ఓటేస్తున్నారు. బండి మైలేజీ పెంచుకోడానికి చిట్కాలు ఉన్నట్టే.. శరీర వ్యవస్థను మెరుగుపరుచుకోడానికి కూడా కొన్ని మార్గాలున్నాయని వీళ్లు నమ్ముతారు. కాకపోతే, హ్యాకర్లు కంప్యూటర్‌ను నియంత్రణలోకి తీసుకున్నట్టు.. శరీర వ్యవస్థను మన స్వాధీనంలోకి తెచ్చుకోవాలి. జీవశాస్త్రం, జన్యుశాస్త్రం, న్యూరోసైన్స్, మానసిక శాస్త్రం, రోగ నిర్ధారణ సాంకేతికత.. తదితర అంశాల కలబోత ఇది. అవసరమైతే సంప్రదాయ విధానాలనూ, తాజా పరిశోధనల ఫలితాలనూ జోడిస్తారు. శరీర వ్యవస్థకు కొత్త ఉత్తేజాన్ని ఇవ్వడానికి.. మాత్రల రూపంలో విటమిన్లు, ప్రొటీన్లు, ఖనిజాలు తీసుకుంటారు. శరీరంలో ఏ మూలన ఏం జరుగుతోందో తెలుసుకోడానికి వేరబుల్ టెక్నాలజీని వాడతారు. రెడ్‌లైట్ థెరపీ, స్టెమ్‌సెల్ థెరపీ, క్రయో థెరపీ, బాడీ వైబ్రేషన్ థెరపీ.. తదితర విధానాలనూ జోడిస్తారు. దీనివల్ల కొందర్ని అకాల వృద్ధాప్యం వైపూ, మరికొందర్ని సహజ వృద్ధాప్యం వైపూ తీసుకెళ్లే దీర్ఘకాలిక రుగ్మతలను నియంత్రించవచ్చని వాళ్ల నమ్మకం. కానీ, ఇక్కడో సమస్య ఉంది. ఇలాంటి పద్ధతుల్లో.. బతుకంతా జాగ్రత్తలతోనే సరిపోతుంది. ప్రతిక్షణం చావును తలుచుకున్నట్టే ఉంటుంది. 'ఇన్ని కష్టాలు అవసరం లేదు. నిద్ర, పోషకాహారం, వ్యాయామం.. పరిపూర్ణ ఆయుర్దాయానికి ఈ మూడూ సరిపోతాయి. ఇవే సామాన్యుల బయో హ్యాకర్స్' అంటారు వెంకీ రామకృష్ణన్ తన 'వై వియ్ డై' పుస్తకంలో.

"శాస్త్రవేత్తల ప్రయత్నాలు ఫలిస్తాయని అనుకుందాం. వైద్య విజ్ఞానం మరింత వికసిస్తుందనీ, టెక్నాలజీ అద్భుతాల్ని ఆవిష్కరిస్తుందనీ నమ్ముదాం. వీటన్నింటి వల్ల ఆయుర్దాయం పెరగొచ్చు. నూట ఇరవై ఏళ్లు బతకొచ్చు. మనిషి అత్యాశ అక్కడితో ఆగిపోతుందా? తక్షణం, టార్గెట్-150 సిద్ధం చేసుకుంటాడు. కొంతకాలం తర్వాత టార్గెట్-200 అంటూ కొత్త పల్లవి అందుకుంటాడు. ఉన్న రోగాలకు మందులిస్తారు సరే.. కొత్త రోగాల మాటేమిటి? వాటికి చికిత్స కనిపెట్టడానికి ఇంకో శతాబ్దం పట్టొచ్చు. అంతవరకూ రుగ్మతలతో కునారిల్లాల్సిందేనా? మనిషిని బతికించగానే సరిపోతుందా? బతికే మార్గమూ చూపాలిగా. వయోధికులు కుర్చీలను పట్టుకుని వేలాడితే.. యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయి? అయినా, ఎన్నేళ్లు బతికామనేది ఎవరికి కావాలి? ఎంత తృప్తిగా బతికామనేది కీలకం. పెంచుకోవాల్సింది ఆయువును కాదు.. అనుభూతులను.

వందేళ్ల జీవితంలో నూటయాభై ఏళ్ల అనుభూతులను ఆస్వాదించగలిగితే.. అన్నేళ్లూ బతికినట్టే.. ఏ మందూమాకూ తినకుండానే, ఏ మ్యాజిక్ పిల్స్ వేసుకోకుండానే!" అంటూ నిత్య యవ్వనానికి వెంపర్లాడే వ్యక్తులపై సుతిమెత్తని చురక వేస్తారు వెంకీ రామకృష్ణన్.

## ఆలయాల ఆవరణలో విశ్రాంతి బెంచీలు ఏర్పాటు





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం టి నగరపాలెం గ్రామ పంచాయితీ గొల్లలపాలెం లో గల శివాలయం, గొల్లవీధి శ్రీకృష్ణ మందిరం ఆవరణలో శుక్రవారం విశ్రాంతి బెంచీల ఏర్పాటు కార్యక్రమం జరిగింది. గ్రామానికి చెందిన దివంగత పూసర్ల రాము జ్ఞాపకార్థం అతని వారసులు పంచాయితీ బోర్డు సభ్యులు, తెలుగుదేశం నాయకులు పూసర్ల రామారావు యాదవ్ భక్తుల సౌకర్యార్థం సుమారు 15 వేల రూపాయిలతో కొనుగోలు చేసిన 4 విశ్రాంతి బెంచీలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తనతో పాటు తన సోదరులు, ఇద్దిపల్లి నానాజీ, జనసేన పార్టీ అధ్యక్షులు ఆర్థిక సహకారం తో బెంచీలను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.

## సముద్రం లో వేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుని కుటుంబానికి నష్ట పరిహారం అందజేత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల విశాఖ ఫిషింగ్ హార్బర్ కు చెందిన IND-AP-V5-MM-1025 ఫిషింగ్ బోట్ లో వేటకు కాకినాడ , వాకలపూడి కి చెందిన మత్స్యకారుడు దున్న రమణ (53) ప్రమాద వశాత్తు సముద్రంలో జారిపడి గల్లంతుకావడం జరిగింది. వారి కుటుంబానికి రూ.1,35,000/- చెల్లించడానికి అందరి పెద్దల సమక్షం లో నిర్ణయించడం జరిగింది. అసోసియేషన్ తరుపున, బోట్ యజమాని తరుపున రూ.95,000/-, అసోసియేషన్ అధ్యక్షునిగా రూ.5,000/- మొత్తం రూ.1,00,000/- బాధిత కుటుంబానికి ముందుగా అందించటం జరిగింది. గల్లంతైన మత్స్యకారునికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.10,00,000/-. మత్స్యకార భీమా కోసం విశాఖ జిల్లా మత్స్య శాఖ జేడీ విజయ్ గారికి వివరాలు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో మత్స్యకార నాయకులు వాసుపల్లి రాము మైలపల్లి చిన్నా , అర్జిల్ల యెర్ర అప్పన్న, అర్జిల్ల నరసింగ్, మైలపల్లి సింహాచలం, గుంటూ దానయ్య , మైలపల్లి నరసింహులు , తదితరులు పాల్గొన్నారు.

## సందర్శకులను కలసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం:** జిల్లాకు చేరుకున్న రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నగరంలోని జిల్లాపరిషత్ అతిథిగృహంలో శుక్రవారం సందర్శకులను కలిశారు. జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షుడు కె.ఆర్.డి.ప్రసాదరావు ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం మంత్రిని కలసి రెడ్‌క్రాస్ కార్యక్రమాలపై వివరించారు. రెడ్‌క్రాస్ రక్తనిధి ద్వారా రక్తం సేకరణ తదితర అంశాలపై వారి నుంచి మంత్రి సమాచారం తెలుసుకున్నారు. జిల్లా గృహనిర్మాణ సంస్థ కార్యక్రమాలపై ఆ సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాస్ మంత్రిని కలసి వివరించారు. జిల్లాలో సెర్ప్ ఆధ్వర్యంలో చేపడుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణచక్రవర్తి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సహకార శాఖ అధికారులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కలిశారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు కూడా మంత్రిని కలిసి పలు అంశాలపై వినతులు అందజేశారు.

# మీకోసం కు వినతులు వెల్లువ: జిల్లా కలెక్టర్

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు వినతులు వెల్లు వెత్తాయి. అర్జీదారులు తమ సమస్యలు పరిష్కరించాలని 184 ఫిర్యాదులును సమర్పించారు. జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావనా పశిష్ట, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి డి. ఆర్. ఓ టి. పద్మాపతి తో కలిసి జిల్లా నలుమూల నుండి వచ్చిన అర్జీ దారుల నుండి వినతులు స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖాధికారులకు వివరించి త్వరతిగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సాగు నీటి సమస్యలు, చెక్ డ్యాం నిర్మాణాలు, ఆరోగ్య సమస్యలు వైద్య సేవలు, అంగన్వాడీ కేంద్రాల మంజూరు, భూ సమస్యలు, గురుకులం, ఈ ఎం ఆర్ పాఠశాల సీట్ల కోసం ఎక్కవగా ఫిర్యాదులు అందాయి.

**స్వీకరించిన ఫిర్యాదులు**

వి.ఆర్.పురం మండలం ఉమ్మిడి వరం గ్రామానికి చెందిన కురసం సీత తన వికలాంగ కుమారుడు బాలాజీకి సదరం సర్టిఫికేట్ జారీ చేయాలని వినతి పత్రం సమర్పించారు.

కొయ్యూరు మండలం శరభన్న పాలెం గ్రామస్తుడు వనశల వేంకటేశ్వర్లు అనే వికలాంగు తనకు మూడు చక్రాల స్కూటీ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించగా ఐటిడిఏ పి ఓ సానుకూలంగా స్పందించారు. వికలాంగుడు దగ్గరకు వెళ్లి స్కూటీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.



జి.మాడుగుల మండలానికి చెందిన మహిళలు వి. సత్యవేణి, కె, జ్యోతి ఐటిడిఏ గ్యాస్ ఏజెన్సీకి ఆన్లైన్లో గ్యాస్ బుక్ చేసుకొనుటకు ఆన్లైన్ విధానం వలన ఇబ్బందులు పడుతున్నామని ఆన్లైన్ విధానాన్ని తొలగించి ఆఫ్ లైన్ విధానంలో గ్యాస్ పంపిణీ చేయాలని కోరారు.

ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయ్ని పంచాయతీ నడుమూరు ఎం.పి.పి పాఠశాల భవనం స్లాబ్ వరకు నిర్మించానని స్లాబ్ బిల్లు మంజూరు చేయాలని కె. గణేశ్వరరావు వినతి పత్రం అందజేసారు.

పాడేరు మండలంలోని పంజంగి హిల్స్ను సందర్శించే పర్యాటకులకు పార్కింగ్ స్థలం లేక రోడ్డుకి ఇరువైపు వాహనాలు నిలుపుదల చేయడం వలన పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారని పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని కల్లాలబయలు, కొత్తవలన, ఎస్.కొత్తూరు గ్రామస్తులు మర్రి రామారావు, ఎస్. బోడి రాజు, ఎస్. బాలరాజు తదితరులు వినతి పత్రం సమర్పించారు.

పాడేరు మండలం ఇరడాపల్లి సర్పంచ్ గుత్తలి అశ్విజ ఎస్. బొడ్డపుట్టు గ్రామంలో వెయ్యి మంది రైతు కుటుంబాలు జీవిస్తున్నాయని హుద్ హుద్ తుఫానులో చెక్ డ్యాం శిథిలమై పోయిందని చెక్ డ్యాం పునర్నిర్మించాలని కోరారు.

కొయ్యూరు మండలం మఠభీమవరం పంచాయతీ పుట్టకోట గ్రామంలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామస్తుడు జె. నాగేశ్వరరావు వినతిపత్రాన్ని అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ లు డి.వి.ఆర్. ఎం. రాజు, కె. వేణుగోపాల్, ఉప సంచాలకలులు ఐ. కొండలరావు, ఐటిడిఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, ఐసిడి ఎస్.పి. డి. సూర్యలక్ష్మి, డి.ఆర్.డి. ఏ పి.డి. వి.మురళి, ఎల్.డి. ఎం. నాయుడు, డివిజనల్ పంచాయితీ అధికారి పి. ఎస్. కుమార్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్రావు, పి. హెచ్. ఓ అశోక్ రహదారులు భవనాల శాఖ బాల సుందర బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా పలుపురు జిల్లా అధికారులు, తాహశీల్దారులు, ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడెడ్ అధ్యాపకుల్ని వెనక్కి పంపించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వ కళాపరిషత్ లో డిప్యూటేషన్ పై ఆంధ్ర యూనివర్సిటీలో 113 మంది జాయిన్ అయిన విషయం తెలిసిందే అదే రకంగా వాళ్ళకి మొదటిగా ప్రభుత్వం జీతాలు చెల్లించేవారు తర్వాత ఆంధ్ర యూనివర్సిటీనే భరించవలసి వస్తుంది దీనివలన ఆర్థికంగా కూడా ఆంధ్ర యూనివర్సిటీ పై భారం పడుతుంది. ఫిజిక్స్ డిపార్ట్మెంట్ నందు ఏ డేట్ ఫ్యాకల్టీ కి డిపార్ట్మెంట్ hod తో పాటు ప్రొఫెసర్ షిప్ కూడా ఇవ్వటం జరిగింది ఇవి అన్నీ కూడా చట్టానికి వ్యతిరేకమైన నిర్ణయాలు. వెంటనే ఏ డేట్ ఫ్యాకల్టీకి ఇచ్చినటువంటి ఉన్నత పదవుల నుంచి తప్పించాలని యూనివర్సిటీ అధికారుల్ని కోరడం జరుగుతుంది .అదే రకంగా ప్రభుత్వంతో మాట్లాడి వేగంగా వారిని వెనక్కి పంపాలని ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సమితి ఈరోజు ఫిజిక్స్ డిపార్ట్మెంట్ ఎదుట ధర్నా చేయటం జరిగింది అని డాక్టర్ ఎం సురేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.కృష్ణ యూనివర్సిటీ నుంచి వచ్చినటువంటి ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లను కూడా వెనక్కి పంపాలని ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ అధికారులను కోరటం జరుగుతుంది వీరుతో పాటుగా నోటిఫికేషన్ లేకుండా వచ్చినటువంటి అడ్జంట్ ప్రొఫెసర్ మరియు ప్రాక్టీస్ ఇన్ ప్రొఫెసర్ వీరిని కూడా తమ పదవులకు రద్దు చేయాలని అధికారులను కోరడం జరుగుతుంది. ఆంధ్ర యూనివర్సిటీ తరగతులు ప్రారంభం కావడం తోటే వైస్ ఛాన్సలర్ నియామకం తక్షణమే చేపట్టాలని లేని కారణంగా పరిపాలన గాడి తప్పుతుందని ఈ సందర్భంగా కోరారు. ఆంధ్ర యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ లో యూనివర్సిటీ ఎకౌంట్ తో సంబంధం లేకుండా ఫీజులు సొంత ఎకౌంటుతో తీసుకోవటాన్ని తీవ్రంగా పరిగణించవలసిన అంశం దక్షిణమే ఎకౌంట్ ని సీజ్ చేయాలని ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సమితి కోరుతుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సురేష్ మీనన్ అధ్యక్షుడు గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్, డాక్టర్ పొన్నాడ శ్రీనివాస్ అధ్యక్షుడు ప్రోగ్రెసివ్ ఫారం, డాక్టర్ సూరి డాక్టర్ భాను డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ లో ముందుండేలా నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికై ప్రయత్నిస్తానని జిల్లా కలెక్టర్ శ విజయ కృష్ణన్ పేర్కొన్నారు. జిల్లాలో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. అనకాపల్లి జిల్లా నూతన కలెక్టర్ గా విజయ కృష్ణన్ శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో ఉదయం 10.10 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు వేద పండితుల ఆశీర్వచనాల మధ్య కలెక్టర్ విజయ్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

**కలెక్టర్ కు అధికారులు, ప్రముఖుల శుభాకాంక్షలు.**

జిల్లా నూతన కలెక్టర్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన విజయ కృష్ణన్ కు జిల్లా అధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తన ఛాంబర్లో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి మురళీకృష్ణ, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విజయభాస్కర్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి చిన్నికృష్ణ, నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి హెచ్.బి.జయరామ్, స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, కలెక్టరేట్ ఏవో బి.రాజేశ్వరరావు, ఇతర విభాగాల సూపరింటెండెంట్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, వైద్యాధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీసు శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## అంటువ్యాధుల నివారణ పై అవగాహన



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై మహిళలకు శుక్రవారం అవగహన కార్యక్రమం జరిగింది. స్థానిక తగరపువలస లో అధికారుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి పిట్ట సురేష్ మాట్లాడుతూ ఇళ్ల, పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి మహిళది అని ఆయన అన్నారు. మనం ఆరోగ్యం గా ఉంటే సమాజం కూడా ఆరోగ్య వాతావరణం లో ఉంటుందని కావున మహిళలు ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు. భీమిలి జోన్ అధికారులు మాట్లాడుతూ ఎక్కువగా నీరు ఉండే చోట, గుంటలలో, మురుగు కాలువల్లో టైర్లలో, వాడిన కొబ్బరి బొండాల్లో దోమలు వృద్ధి చెంది అన్ని వైపులా వ్యాప్తి చెందుతాయన్నారు. వాటివల్ల డెంగ్యూ, డయేరియా, జ్వరం ఇతర అంటు రోగాలు ప్రబలుతాయని, కావున కాచి చల్లార్చిన నీటిని తాగడం, నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం, పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవడం ద్వారా అంటురోగాలను నిలువరించ వచ్చునని అధికారులు అన్నారు. కార్యక్రమం లో ఏఎన్ఎం సుగుణ పారిశుద్ధ్య విభాగం కార్యదర్శి సురేష్, అంగన్వాడీ టీచర్ వెంకట రమణమ్మ, ఆశా వర్కర్ సంతోషి, ఆర్పి ఉమాగౌరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ఆవశ్యకత పై విద్యార్థులకు అవగాహన



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాల అవశ్యకత పై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లో పాల్గొన్న స్థానిక వివేకానంద గ్రంథాలయం వ్యవస్థాపకులు సంకురుభుక్త జోగారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయం కు వెళ్లి అక్కడ విద్యార్థులకు ఉపయోగ పడే పుస్తకాలను తప్పకుండా చదివి విజ్ఞానాన్ని సముపార్జించుకోవాలని కోరారు. అలాగే ఆరోగ్యమే మహాభాగ్యం అనే అంశం పై ఆయన విద్యార్థులకు అవగహన కల్పించారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రమణ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డైట్ కళాశాలలో నేషనల్ రీసెర్చ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సెమినార్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాలలో డైట్ ఐ ఈ (టి) అధ్యాయం, ఐ ఐ సి మరియు డైట్ ఆర్ అండ్ డి సహకారంతో సివిల్ ఇంజనీరింగ్ విభాగం, జూలై 5, 2024న " ఐ పి నిర్వహణ మరియు వాణిజ్యకరణ వ్యూహాలు ఇన్ హెచ్ ఈ ఐ: ఎన్ ఆర్ డి సి పాత్ర" అనే అంశంపై శుక్రవారం నాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ రీసెర్చ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ ఆర్ డి సి) వారి సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కి ఎన్ ఆర్ డి సి నుండి డా. భవ్య మంజీరా మరియు నిహారిక ఇంటెలెక్చువల్ పేటెంట్ రైట్స్ గురుంచి రెండు సెషన్స్ లో అద్భుతంగా వివరించారు. నిహారిక మాట్లాడుతూ ఇన్నోవేషన్స్ మరియు పేటెంట్స్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ పేటెంట్, కాపీరైట్, గ్రాంట్ మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. పేటెంట్స్ అప్లై చేయడానికి కావాల్సిన అవగాహనా కల్పించారు. డా. భవ్య మంజీరా గారు మాట్లాడుతూ సాంకేతిక ఆవిష్కరణల్లో అంతరాలు ఎలా గుర్తించి వాటిని పేటెంట్ గా పబ్లిష్ చేసి కాపీరైట్ తీసుకుని వాణిజ్యీకరణ తీసుకోవడం గురించి సవివరంగా తెలియజేసారు. ఇంజనీరింగ్ ఎంట్రప్రెన్యూర్షిప్ యొక్క ఐదు దశలను వివరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ నేషనల్ రీసెర్చ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఆర్డిసి) సహకారంతో నిర్వహించిన ఈ సెమినార్ సమర్థవంతమైన మేధో సంపత్తి (ఐపి) నిర్వహణ మరియు వాణిజ్యీకరణ ద్వారా సృజనాత్మకతను ప్రోత్సహించడానికి మరియు ఆర్థిక వృద్ధిని నడిపించడానికి మా కొనసాగుతున్న ప్రయత్నాలలో ఒక ముఖ్యమైన మైలురాయి అని పేర్కొన్నారు. దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఆవిష్కరణలకు పునాది అని దానికి నిదర్శనం అధ్యాపకులు మరియు విద్యార్థులు నిరంతరం జ్ఞానం మరియు సృజనాత్మకత యొక్క సరిహద్దులను దాటి , పరిశ్రమలను మార్చడానికి మరియు జీవితాలను మెరుగుపరచడానికి అవకాశం ఉన్న కొత్త సాంకేతికతలు మరియు ఆలోచనలను అభివృద్ధి చేస్తారు అని తెలియజేయసారు. ఆలోచన నుండి వాణిజ్యీకరణకు ప్రయాణానికి బలమైన మద్దతు వ్యవస్థలు మరియు వ్యూహాత్మక నిర్వహణ అవసరం అని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ వైకుంఠరావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో , వైస్ ప్రిన్సిపాల్ డా. కే. దుర్గ శ్యాం ప్రసాద్, డీన్ అడ్మినిస్ట్రేషన్ డా. ఈశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణ నాగ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి గంగాధర్ గుప్తా, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు హేమంత్ కుమార్, ప్రసన్న కుమార్, వివిధ విభాగాధిపతులు, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు వరి విత్తనాలు సరఫరా



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం దాకమర్రి పంచాయితీ రైతు సేవా కేంద్రం వద్ద రైతు భరోసాకేంద్రం అధికారులు శుక్రవారం రైతులకు వరి విత్తనాలను సరఫరా చేసారు. కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం నాయకులుసంకురుభుక్త ప్రకాష్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కొరకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అందుకే రైతుల శ్రేయస్సు దృష్ట్యా వారికి ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను సరఫరా చేస్తున్నదని ఆయన అన్నారు. కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు అల్లు చిన్నయ్య, చెల్లూరి నాని తదితరులు పాల్గొన్నారు.

# నల్లమడ రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి



**అమరావతి:** రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుక్రవారం విజయవాడలోని హెూం మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని పలు సమస్యలను హెూం మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా గత ప్రభుత్వం హయాంలో పెట్టిన అక్రమ కేసులు, పోలీస్ స్టేషన్లు ఆధునీకరణ, నూతన వాహనాలు, నూతన అగ్నిమాపక కేంద్రం, ఎస్సీ ఎస్టీ కేసులు, ఫామ్ 7 కేసుల పురోగతి, తదితర అంశాలపై చర్చించారు. రాజధాని అమరావతిని కొనసాగించాలని రైతులు 2021 నవంబర్ లో శాంతి యుతంగా చేపట్టిన పాదయాత్ర సందర్భంగా వారిపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించాలని కోరారు. పర్చూరు నియోజకవర్గంలో గుంటూరు ఛానల్ పొడిగించాలని దీక్ష చేపట్టిన నల్లమడ రైతులపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని హెూం మంత్రికి విజ్ఞప్తి చేశారు. అధికారం కోసం వైసిపి నేతలు అడ్డదారిలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు పర్చూరు నియోజకవర్గంలో గంపగుత్తగా వందల సంఖ్యలో ఫామ్ 7 దరఖాస్తులు చేసిన విషయాన్ని హెూం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఓట్లు తొలగించేందుకు అక్రమ మార్గంలో కుట్రలకు పాల్పడినవారిపై ఎలాంటి విచారణ జరపకుండా నీరుగార్చిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై పెట్టిన ఎస్సీ, ఎస్టీ కేసులను పునసమీక్షించాలన్నారు. పర్చూరు నియోజకవర్గంలో నూతన అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటుకి కృషి చేయాలని కోరారు. స్థానిక ప్రజలు అత్యధిక శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని అనుకోని ప్రమాదాలు జరిగితే సుదూర ప్రాంతమైన చీరాల నుంచి అగ్నిమాపక వాహనం రావాల్సి ఉన్నందున అపార నష్టం జరిగే అవకాశం ఉందని, తక్షణమే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. పర్చూరు నియోజకవర్గం రెండు సబ్ డివిజన్ల పరిధిలో ఉన్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీనికి పరిష్కారంగా పర్చూరు నియోజకవర్గంలో నూతన సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని పోలీస్ స్టేషన్ లను ఆధునీకరించి, నూతన వాహనాలను అందించాలని మంత్రికి ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో నూతన సర్కిల్ కార్యాలయాల ఏర్పాటు అవశ్యకతను హెూంమంత్రికి వివరించారు. దీనిలో మార్టూరు యద్దనపూడి మండలాలను మార్టూరు సర్కిల్ గా, పర్చూరు కారంచేడు మండలాలను పర్చూరు సర్కిల్ గా, ఇంకొల్లు చిన్నగంజాం సర్కిల్ ను ఇంకొల్లు సర్కిల్ గా ఏర్పాటు చేసేలా తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. మార్టూరులో ఏర్పాటుచేసిన అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ని సాధారణ స్టేషన్ గా మార్చాలని పేర్కొన్నారు. జాతీయ రహదారి పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లను మోడల్ స్టేషన్ లు గా తీర్చిదిద్దాలని, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని హెూంమంత్రి దఅష్టికి ఎమ్మెల్యే ఏలూరి తీసుకెళ్లారు.

# జగన్నాథ స్వామి రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గవరపాలెం అగ్రిమరిచెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ స్వామివారి దేవస్థానంలో ఈనెల 6 తారీకు నుండి 16 తారీకు వరకు స్వామివారు రథయాత్ర మహెూత్సవాలు కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ఉత్సవ్ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ ఈవో రాజ సులోచన తెలియజేశారు. ఈనెల 6 శనివారం రాత్రి ఆలయ ప్రధానఅర్చకులు బంకుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి కళ్యాణం జరుగుతుందని వారు తెలియజేశారు. ఆదివారం ఉదయం ఆలయ వద్ద నుండి జగన్నాథ స్వామి రథయాత్ర ప్రారంభమవుతుందని, ఈ రథయాత్రలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని రథయాత్ర ప్రారంభిస్తారని వారు తెలియజేశారు.

రథయాత్ర గవరపాలెం ఆలయం వద్ద నుండి బయలుదేరి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు సాగి గూడ్స్ రోడ్డు వద్ద ఉన్న ఇంద్ర జ్యుమ్న హాలుకు చేరుకుంటుంది. పది రోజులు స్వామివారు దశావతారముల అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు. సాయంత్రం వేళ ధార్మికప్రవచనాలు, భక్తి సంగీతం కార్యక్రమాలు ఉంటాయని వారు తెలియజేశారు. ఈనెల 16 మంగళవారం తిరుగురథయాత్ర సందర్భముగా ఇంద్ర జ్యుమ్న మందిరం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించబడుతుందని వారు తెలియజేశారు

# మైనర్ పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై కఠిన చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మైనర్ యువకున్ని పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్య తీసుకోవాలని దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు పాల్తేటి పెంటారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అదృశ్యమైన బాలుడిని పట్టుకొని పోలీసులు అతనిని, ఆమె తల్లిని వేధించడం సరికాదన్నారు. దీనిపై సీపీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని తెలిపారు. బాలుని తల్లి బి. సత్యవతి మాట్లాడుతూ , తన ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారని, అకారణంగా నేరం ఒప్పుకోమని తనను, కుమారుడు తేజాను వేధించారని ఆరోపించారు. పోలీసులు కొట్టడం వల్ల తేజ చేయి విరిగిపోయిందని పోలీసులు, వైద్యులు తమకు న్యాయం చేయలేదని తెలిపారు. దీనిపై అప్పటి సీఐ సిహెచ్ ప్రసాద్ ను వివరణ కోరగా సత్యవాణి కుమారుడు తేజ, ఇంటర్ విద్యార్థిని తీసుకుపోయాడని, దీనిపై విద్యార్థిని తండ్రి ఫిర్యాదు మేరకు మొదట మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు. తర్వాత సత్యవాణి ఫిర్యాదు మేరకు తేజ కనిపించడం లేదని మరో మిస్సింగ్ కేసు కట్టామని చెప్పారు. అయితే సత్యవాణి వద్ద విద్యార్థిని, తేజ ఉన్నట్టు తెలుసుకొని తల్లి కొడుకుపై కిడ్నాప్, పోక్సో కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. స్టేషన్కు పిలిచి ఇరువురిని విచారిస్తుండగా సత్యవాణి, ఆమె కుమారుడు తమపై తిరగబడ్డారని ఇందుకు సంబంధించి సిసి ఫుటేజ్ రికార్డింగ్ లు ఉన్నాయని వెల్లడించారు. తేజ తమపై కోపంతో చేతిని గోడకి కొట్టుకున్నాడని, తప్పు చేసిన కుమారుడిని తల్లి మందలించకు వెనకేసుకు రావడం సరికాదన్నారు. సత్యవాణి పాత నేరస్థురాలని ఆమెపై ఆరు కేసులు ఉన్నాయని చెబుతూ, ఆరోపణలు నిరాధారమని వివరణ ఇచ్చారు. మీడియా సమావేశంలో దళిత సేన నాయకులు నెక్కళ్ల నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టిసారించాలి : ఎస్.పి సిద్ధార్థ్ కౌశల్



**కడప అర్బన్ :** మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అత్యధిక ప్రాధాన్యతతో వాటిని విచారించి అదృశ్యమైన వారి జాడ తెలుసుకుని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చాలని ఎస్.పి సిద్ధార్థ్ కౌశల్ పోలీస్ అధికారుల ను ఆదేశించారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ అదృశ్యమైనవారి ఆచూకీ కనుగొనేందుకు ప్రత్యేక టీమ్ లు రాష్ట్ర, దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్ళి విచారించాలని ఆదేశించారు. గంజాయి నిర్మూలనకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక మేరకు పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కు పాదం మోపాలని అన్నారు. గంజాయి కేసుల్లో పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, పరారీలో ఉన్న నేరస్థులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక పోలీసు బఅందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని చెప్పారు. ఎర్ర చందనం అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతోపాటు నిఘా పెంచాలన్నారు. దొంగతనాల నిరోధానికి గస్తీ ముమ్మరం చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను అమలు చేసేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) లోసారి సుధాకర్, జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.




# కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ కు ఐదు నెలలు బకాయి వేతనాలు వేయాలని పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయం వద్ద యూనియన్ (సిఐటియు అను బంధం) ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే బృందావత్ మాట్లాడుతూ తమ గిరిజన ప్రాంతంలో ఆరోగ్య సేవలు అందిస్తూ పనిచేస్తున్నామని తమకు 5 నెలలు బట్టి బకాయి వేతనాలు నాలుగు అని చెప్పినా అందలేదని అన్నారు అదే విధంగా గుర్తింపు కార్డులు యూనిఫామ్ ఇవ్వాలని ప్రభుత్వం అధికారులకు అనేకసార్లు విన్నవించుకోవడం జరిగింది. ఇప్పటికైనా అధికారుల స్పందించి తమ సమస్యల పరిష్కారం చేయాలని ఐటిడిఏ పిఓ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. యూనియన్ నాయకులు వి ఇందిర మాట్లాడుతూ సి హెచ్డబ్ల్యూలను ఆశాలుగా మార్పు చేయాలని కనీస వేతనాలు ఇవ్వాలి అన్నారు. సిఐటియు జిల్లా కోశాధికారి జి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతినెల వేతనాలు వేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో కుమారి, అప్పల నరసమ్మ, భారతి, జీవిత దమయంతి దివ్య అరుణ ,ధనలక్ష్మి రజిని ,కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులకు అవగాహన



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో మండల స్థాయిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం అవగహన కార్యక్రమం జరిగింది. మండల విద్యా శాఖాధికారిణి -1 ఎం శివరాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న హైదరాబాద్ కు చెందిన నిజం ఇన్సిట్యూట్ నుండి రమేష్, మహేష్ లు ఫిజియోధెరపి ఇతర అంశాలపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి బయోమెట్రిక్ ను తప్పనిసరిగా వేయాలని సూచించారు. విద్యార్థులకు విద్యా సామాగ్రి సక్రమంగా పంపిణీ చేయాలని, అకడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యార్థులకు విద్యాబోధన చేయాలని, ప్రతినెలా తల్లి తండ్రుల సమావేశం నిర్వహించాలని, తోటి ఉపాధ్యాయులతో నెలకు రెండు సార్లు సమావేశం నిర్వహించాలని, విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వారికి గుణాత్మక విద్యను అందించాలని ఆమె ప్రధానోపాధ్యాయులను కోరారు. ఎంఈఓ -2 జయప్రద మాట్లాడుతూ మధ్యాహ్న భోజన సమయం లో విద్యార్థులు క్రమం తప్పకుండా భోజనం చేసేలా పర్యవేక్షించాలని విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సతప్రవర్తన, ఓర్పు అలవడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం లో పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాట్నూరు మురళీ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.